తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

# స్టేట్ రౌండప్
STATE ROUNDUP



## దేశభద్రతపై మీ స్టాండ్ ఏమిటి?
### బీజేపీ ఎంపీ అభ్యర్థి అర్వింద్ ప్రశ్న



నిజామాబాద్,మే11: దేశభద్రతపై కాంగ్రెస్ స్టాండ్ ఏమిటని నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి అర్వింద్ ప్రశ్నించారు. నిజామాబాద్ లో నిర్వ హించిన ప్రెస్ మీట్ లో అర్వింద్ మాట్లాడుతూ రద్దయిన ఉగ్రవాద సంస్థలు, ఆర్గనైజేషన్లు బహిరంగంగా కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వడం ఏమిటన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే టెర్రరిస్టులు రాజ్యమేలుతారని హెచ్చరించారు. ఫ్రీ హామీలిచ్చి ప్రజలను రేవంత్ సర్కార్ మోసం

మిగతా 2లో..



# రాజ్యాంగాన్ని మార్చడమే బిజెపి లక్ష్యం
## రిజర్వేషన్లు తొలగించడమే బిజెపి కర్తవ్యం

- బిజెపి వస్తే మళ్లీ నిరంకుశ విధానాలు
- హిందూ-ముస్లింలు కొట్లాడుంటే ఆనందించే పార్టీ
- పటాన్చెరు ప్రచారంలో సిఎం రేవంత్ విమర్శలు
- నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు
- ఎన్నికల్లో కాంగ్రెస్‌నే ఆశీర్వదించండి
- వీడియో సందేశంలో సిఎం రేవంత్ వినతి



హైదరాబాద్,మే11:దేశం సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలనే లక్ష్యంతో భాజపా ఈ ఎన్నికల్లో ముందుకెళ్తోందని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. రిజర్వేషన్ల రద్దు ప్రాతిపదికన ఎన్నికలు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. పటాన్‌చెరులో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. లక్ష మెజారిటీతో మధును గెలిపించాలని కోరారు. బిజెపికి పిచ్చిపట్టిందని,హిందూ ముస్లింలు పొడుకుని రక్తం పారిస్తే తద్వారా ఆ పార్టీ సీట్లను గెలుచుకోచూస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెదక్ ప్రాంతంలో మౌళిక వసతులు సరిగా లేవని, ఈ ప్రాంతానికి గోదావరి నీళ్లు రావాలన్నా, మెట్రో రైలు రావాలన్నా, మాదిగల వర్గీకరణ జరగాలన్న, ముదిరాజ్ కులస్తులను బిసి-డి గ్రూప్ నుంచి బిసి-ఏ గ్రూపులోకి మారాలన్న కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించాలన్నారు. మతాలు, కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టాలని భాజపా యత్నిస్తోందని రేవంత్ ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలుంటేనే పెట్టుబడులు వస్తాయని, యువతకు ఉపాధి లభిస్తుందని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పని చేస్తోందన్నారు. భారాస హయాంలో పటాన్‌చెరు ప్రాంతంలో అభివృద్ధి జరగలేదన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ ఫ్రంట్‌కు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వలేదని రేవంత్‌రెడ్డి ఆరోపించారు.బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను మార్చేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. పటాన్ చెరు ఒక మినీ ఇండియా అని అన్నారు. అన్ని కులాలు,మతాలకు అతీతంగా దేశానికే ఉత్పత్తిని అందిస్తోంది పారిశ్రామిక వాడ. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో మిషన్ భగీరథ నీళ్లు కూడా రాలేదన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రామిరెడ్డి వేలాద మంది

మిగతా 2లో..

## ఎక్కువ ఎంపిలు గెలిపిస్తే
# కేసీఆర్‌దే రాజ్యం
### పార్లమెంటులో మన గళం వినిపించాలి
### హుజూరాబాద్ ప్రచారంలో కేటీఆర్ పిలుపు



కరీంనగర్,మే11: తెలంగాణ కోసం కొట్లాడేటోళ్లు పార్లమెంటులో ఉండాలని, మన గళం వినిపించాలంటే బిఆర్ఎస్ ఎంపిలు గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కరీంనగర్ నుంచి బి. వినోద్‌ను గెలిపిస్తే గట్టిగా కొట్లాడుతాడని అన్నారు. అలాగే బిఆర్ఎస్ ఎంపిలు ఎక్కువమంది గెలిస్తే మళ్లీ కెసిఆర్ రాజ్యం వస్తుందని అన్నారు. ఇప్పుడు పదేండ్ల నిజం కేసీఆర్ పాలన, పదేండ్ల విషం బీజేపీ పాలన.. 150 రోజుల అబద్ధం రేవంత్ రెడ్డి పాలన మధ్య పోటీ జరుగుతోందని కేటీఆర్ అన్నారు. గత పదేండ్లలో బీజేపీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లలో బండి సంజయ్ గల్లీలో, ఢిల్లీలో ఎక్కడైనా కనిపించారా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ కేంద్ర నిధులు

మిగతా 2లో..

## ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో
# రూ. 15 కోట్లకు టోకరా
### రేణిగుంటకు చెందిన వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్,మే11: ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో రూ. 15 కోట్ల మేర కాజేసిన మోసగాడిని సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం అధికారులు అరెస్ట్ చేశారు. ఏపీలోని చిత్తూరు రేణిగుంటకు చెందిన ఒబిలి పాపన్నగారి రామచంద్రారెడ్డి మాదాపూర్‌లో ఉంటున్నాడు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెంకటాపురం గ్రామ పరిధిలో 200 ఎకరాల్లో ఓ వెంచర్‌ను ఏర్పాటు చేశామని ప్రచారం చేసుకున్నాడు. అనుమతి లేకుండా లేఔట్‌లు వేసి, ప్రీ లాంచ్ పేరుతో విక్రయాలు ప్రారంభించాడు. ఈ వెంచర్‌కు సమీపంలోనే ఐటీ కారిడార్, రీజనల్ రింగ్ రోడ్ వస్తున్నాయని, ఫలితంగా భూమిరేట్లు పెరుగుతాయని ప్రచారం చేసుకున్నాడు. అంతేకాకుండా తమ సంస్థలో పెట్టుబడి పెట్టిన వారికి నెలనెలా వడ్డీ చెల్లిస్తామని కొంతమంది నుంచి డబ్బులు వసూలు చేశాడు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు తిరిగి అమ్మాలనుకుంటే చదరపు గజానికి రూ.10 వేల చొప్పున చెల్లిస్తానని కూడా నమ్మబలికాడు. ఇతను మరో ప్రాపర్టీస్ ఎండీ వీబీ గుప్తా, ఇతర మార్కెటింగ్ ఏజెంట్లతో కలిసి దాదాపు 50మందిని మోసం చేసి రూ.15 కోట్లు వసూలు చేశాడు. గడిచిన మూడేళ్లుగా వెంచర్‌లో అమ్మకాలు చేసినప్పటికీ ఎవరికీ డబ్బు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు నిందితుడు ఒబిలి పాపన్నగారి రామచంద్రారెడ్డిని అరెస్ట్ చేశారు.

## దేశభద్రతపై మీ స్టాండ్ ఏమిటి?

చేసిందన్నారు. వారి ఉసురు తగిలి త్వరలోనే రేవంత్ రెడ్డి సర్కార్ కూలిపోతదన్నారు. మన సంస్కృతి, సాంప్రదా యాలను కాపాడుకునే ఎన్నికలింన్నారు. కానీ ఈ సారి జరిగే ఎన్నికలు నరేంద్ర మోదీ ఎన్నికలని చెప్పారు. రాముడి పేరు చెబితే కడుపు నిండుతదా అన్న కేటీఆర్ వ్యాఖ్యలపై ఖచ్చితంగా తమకుకడుపు నిండుతదన్నారు. మోదీ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తుందన్నారు. రాజ్యాంగంలో అమెండ్‌మెంట్స్ కొత్తేమీ కాదని, కాంగ్రెస్ పార్టీ అమెండ్‌మెంట్స్ ఎక్కువ సార్లు చేసిందన్నారు. కాంగ్రెస్ సెక్యులర్ పదం ఎట్లా చేరుస్తదన్నారు. రేవంత్ హిందువులకు సూక్తులు చెప్పడం బంద్ చేయాలన్నారు. మహిళలు ఎన్నికల్లో ముఖం కనిపించకుండా ఓటు వేయడాన్ని అనుమతించవద్దనే విషయమై ఈసీకి లేఖ రాసినట్లు తెలిపారు.

# రాజ్యాంగాన్ని మార్చడమే బిజెపి లక్ష్యం

మిగతా 2లో..

రైతులను మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లో నిండా ముంచిన దుర్మార్గుడని మండిపడ్డారు. ఎమ్మెల్సీగా ఉంటూనే కేసీఆర్ మళ్లీ ఎంపీగా కొట్లాడటం విడ్డూరమన్నారు. వందల కోట్ల రూపాయలు కేసీఆర్‌కు, హరీశ్ కు ఇచ్చి పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. బీజేపీ తెలంగాణకు ఇచ్చేందేమీ లేదన్నారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, వరంగల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ..ఇవేవీ తెలంగాణకు ఇవ్వలేదన్నారు. గాడిద గుడ్డు ఇచ్చిన బీజేపీకి ఎందుకు ఓటెయ్యాలని ప్రశ్నించారు. బీజేపీ హిందూ,ముస్లీం ఒట్లను చీల్చి రక్తంలో ఓట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయన్నారు. మెదక్ అభివృద్ధి జరగాలంటే పెట్టుబడులు రావాలన్నారు. నీలం మధును మెదక్ నుంచి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. బడుగు బలహీన వర్గాల గొంతుకును పార్లమెంట్ కు పంపించాలని పిలుపు నిచ్చారు. సార్వత్రిక సమరానికి మరి కొన్ని గంటలే మిగిలి ఉన్న వేళ.. సీఎం రేవంత్ రెడ్డి ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటానికి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని, ఇండియా కూటమిని గెలిపించాలని ప్రజలకు విన్నవించారు. 'ఇవి ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి జరుగుతున్న ఎన్నికలు. అంబేద్కర్ గొప్ప రాజ్యాంగాన్ని రాశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు రిజర్వేషన్ల వల్లే పురోగమన దిశలో పయనించారు. రాజ్యాంగం మార్చాలని బీజేపీ కుట్ర చేస్తోంది. రిజర్వేషన్ల రహిత దేశంగా మార్చాలని ఆ పార్టీ ప్రయత్నిస్తోంది. ప్రపంచ దేశాలతో పోటీ పడాల్సిన భారత్ బీజేపీ కుట్రలకు బలి అవుతోంది. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఆశీర్వదించండి' అని రేవంత్ కోరారు.

## ఎక్కువ ఎంపిలు గెలిపిస్తే కేసీఆర్‌దే రాజ్యం

మిగతా 2లో..

తీసుకొచ్చారా అని నిలదీశారు. ప్రజల తరఫున పార్లమెంటులో గళం విప్పిన నాయకుడు వినోద్ కుమార్ అని చెప్పారు. బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా హుజూరాబాద్‌లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. అమిత్‌షా చెప్పులు మోయడం తప్ప సంజయ్ ఒక్కపనైనా చేశారా అని ఎద్దేవా చేశారు. కేంద్ర నిధులు రాబట్టే సత్తా వినోద్‌కు ఉందని తెలిపారు.కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ పై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. మత పిచ్చి ఉన్నోడు..ఎంపీగా అవసరమా? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పదేళ్ల బీజేపీ పాలనలో ఒక్క అభివృద్ధి కూడా జరగలేదన్నారు. పదేళ్ళలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేసిందని మండిపడ్డారు. మే11వ తేదీ శనివారం హుజురాబాద్ లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు.అయోధ్య గుడి కట్టినం ఓటయ్యాలని బీజేపీ నాయకులు అంటున్నారని.. మరి, కేసీఆర్ కూడా యాదాద్రి గుడి, ఆధునిక గుడులు, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని కేటీఆర్ చెప్పారు. హ్యాండ్లూమ్, పవర్ లూం బోర్డులను రద్దు చేశారని విమర్శించారు. రౌశిక్ రెడ్డి కోడిగిత్త లాగా అసెంబ్లీలో రేవంత్ రెడ్డికి చెమటలు పెట్టిస్తున్నాడని.. బండి ఏం పీకాడు.. అమిత్ షా చెప్పులు మోసుడు తప్ప అని దుయ్యబట్టారు. 5ఏళ్లు గాలి తిరుగులు తిరిగినోడు, మతం పేరు మీద మ్యాజిక్ లు చేసేటోళ్లు ఎంపీగా అవసరమా? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో10 నుంచి 12 ఎంపీలను గెలిపిస్తే.. 6 నెలల్లో రాష్ట్ర రాజకీయాలను శాసిస్తామని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ పాలన ఎలా ఉంది.. కాంగ్రెస్ పాలన ఎలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. ప్రలోభాలకు ప్రజలు లొంగవద్దని కోరారు. ఆరు గ్యారంటీల హామీ నెరవేర్చారా అని ప్రశ్నించారు. రూ.500 బోనస్ ఇస్తామన్న రేవంత్ హామీ ఏమైందని నిలదీశారు. రూ.2 లక్షల రుణమాఫీ అయ్యిందా.. తులం బంగారం వచ్చిందా అని అడిగారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. కేంద్రంలో ఉన్న సవతి తల్లిపై పోరాటం చేయాలని, అలా పోరాడే వ్యక్తులే పార్లమెంటుకు వెళ్లాలని చెప్పారు. పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు ఉంటేనే తెలంగాణకు రక్ష అని వినోద్ కుమార్ అన్నారు. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. మోదీతో కలిసి చంద్రబాబు, రేవంత్‌రెడ్డిలు హైదరాబాద్‌పై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. దక్షిణ కాశీ వేములవాడ ఆలయ అభివృద్ధికి మోదీ ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. తెలంగాణ సమస్యలపై కేంద్రంతో మాట్లాడని ఎంపీ బండి సంజయ్ అవసరమా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో వినోద్ కుమార్,హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిలు కూడా పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటేయండి

### జిల్లా కాలెక్టర్ నారాయణ రెడ్డి పిలుపు

వికారాబాద్,మే11: ఈనెల 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారం ముగిసిన సందర్భంగా వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... నేటి ఆరు గంటలకు ఎన్నికల క్యాంపెయిన్ ముగుస్తుందని లౌడ్ స్పీకర్లు... వాహనాలతో ఏ పార్టీ ప్రచారం నిర్వహించవద్దని సూచించారు. ఐదు నుంచి ఆరుగురు వ్యక్తులు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించుకోవచ్చని తెలిపారు.ఐదు తర్వాత నాన్ ఓటర్లు ఎవరు కూడా ఈ నియోజకవర్గంలో ఉండొద్దని ఆదేశించారు. మోడల్ కోడ్‌కు సంబంధించిన సమాచారం ఏదైనా 1950, లేదా సీవిజిల్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1148 పోలింగ్ స్టేషన్ ఉన్నాయని.. 108 రూట్స్‌గా విభజించి ఈవీఎంను పంపుతామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 1148 పోలింగ్ స్టేషన్‌లలో 98,4068 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకొనున్నారని వివరించారు.

602పోలింగ్ స్టేషన్లలో లైవ్ వెబ్‌క్యాస్టింగ్‌తో పాటు అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నామని చెప్పారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల కౌటింగ్ చేవెళ్లలో, కొడంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కౌంటింగ్ మహబూబ్ నగర్‌లో కౌంటింగ్ జరుగుతోందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 7248ఓట్లు నమోదు చేసుకున్నారని.. 84శాతం ఓటింగ్ నమోదయిందని చెప్పుకొచ్చారు. రాజకీయ నేతలు ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే తమ దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్ స్లిప్‌తో పాటు ప్రభుత్వం సూచించిన ఏదైనా ఒక గుర్తింపు కార్డు చూపించి ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ నారాయణ రెడ్డి సూచించారు.

# సొంతూరులో ఓటేద్దాం.. చలో చలో

## ఓటేసేందుకు బయలుదేరిన నగరవాసులు

## విజయవాడ హైవేపై వాహనాల రద్దీ

## భారీగా ధరలు పెంచేసిన ప్రైవేట్ ట్రావెలర్స్

## విజయవాడ బస్సులకోసం కిటకిటలాడి బస్టాండ్లు

హైదరాబాద్,మే11: హైదరాబాద్‌లో వివిధ ఉద్యోగాలు, ఉపాధి కోసం వచ్చి స్థిరపడ్డవారు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సొంతూళ్లకు బయలుదేరారు. శనివారం నుంచి మూడు రోజులు సెలవులు కావడంతో సొంతూళ్లకు వెళ్లారు. దీంతో విజయవాడ హైవే వాహనాలతో రద్దీగా మారింది. అయితే ఆర్టీసీ సరిపడా బస్సులు ఏర్పాటు చేయకపోవడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట, మహబూబ్ నగర్, ఖమ్మం, కోదాడ మార్గాల్లో సరిపడా బస్సులు లేక ప్రయాణికుల ఇక్కట్లకు గురయ్యారు. నగరంలోని అన్ని బస్ స్టేషన్ల వద్ద ప్రయాణికుల రద్దీ



మారింది.

మే 13న పోలింగ్ కావడం, వరుసగా మూడు రోజులు సెలవులకారణంగా ప్రజలంతా సొంతూళ్ల బాట పట్టారు. వీకెండ్‌తో పాటు సోమవారం పోలింగ్ నేపథ్యంలో తెలుగు ప్రజలు పల్లెలకు వెళ్లేందుకు పెద్ద సంఖ్యలో బస్టాండ్లకు చేరుకుంటున్నారు. ఏపీలో ఓట్ల పండుగ మొదలు కానుంది. ఎన్నికల వేళ అక్కడ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైదరాబాద్‌లో స్థిరపడిన ఓటర్లు భారీగా తరలివెళ్తున్నారు. ఉద్యోగ, ఉపాధి కోసం ఇక్కడ ఉండి ఐదేళ్లకోసారి తమకు ఇష్టమైన నాయకున్ని ఎన్నుకునేందుకు ఉత్సాహంగా సొంతూళ్లకు కదులుతున్నారు. ఈ క్రమంలో చాలామంది ఓటర్లు ప్రత్యేక బస్సులు, రైళ్లలో ఊర్లకు చేరుకుంటుండగా.. ఇంకొందరు తమ సొంత వాహనాల్లోనే స్వస్థలాలకు బయలుదేరారు. దీంతో హైదరాబాద్ – విజయవాడ హైవేపై రద్దీ నెలకొంది. వారాంతం, వరుస సెలవులు, పోలింగ్ కు ఇంకా రెండు రోజులే టైం ఉండడంతో శనివారం వేకువజాము నుంచే జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జాం నెలకొంది. ఈ వాహనాలు విజయవాడ మీదుగా రాజమహేంద్రవరం, విశాఖ వైపు తరలివెళ్తున్నాయి. జాతీయ రహదారిపై రద్దీ నేపథ్యంలో నెమ్మదిగా కదులుతున్నాయి. మరోవైపు, హైదరాబాద్ శివారు హయత్ నగర్ నుంచి అబ్దుల్లాపూర్ మెంట్ వరకూ ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతోంది. అటు, చౌటుప్పల్, పంతంగి టోల్ ఎ÷–లాజాల వద్ద కూడా పెద్ద సంఖ్యలో వాహనాలు బారులు తీరాయి. ఇప్పటికే అనేక మంది వెళ్లిపోగా.. మరికొందరు ఉదయం నుంచి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఎంజీబీఎస్ వద్ద సొంతూళ్లకు ఓటు హక్కు వినియోగించు కోవడానికి వెళ్తున్న వారితో బస్టాండ్ కిక్కిరిసి అధికంగా ఉంది. ఎంజీబీఎస్, జేబీఎస్, మియాపూర్, కేపీహెచ్‌బీ, కూకట్ పల్లి బస్టాండ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. వరసగా మూడు రోజుల సెలవులు, ఓటు వినియోగం నేపథ్యంలో నగర వాసులు సొంతుళ్ల బాటపట్టారు. స్పెషల్ బస్సులు టైంకి రాకపోవడంతో ప్రయాణికులు గంటలకొద్దీ పడిగాపులుకాస్తున్న పరిస్థితి కనిపించింది. మరోవైపు ప్రైవేట్ ట్రావెల్స్‌లో చార్జీల మోత మోగుతోంది. ప్రైవేట్ ట్రావెల్స్ రద్దీని తమకు అనుకూలంగా మార్చుకుంటూ.. క్యాష్ చేసుకుంటున్నారు. హైదరాబాద్ నుంచి ఏపీ, బెంగళూరు వెళ్లే వారికి అదనపు చార్జీలతో బాదుతున్నారు. దాదాపు 50శాతం టికెట్ రేట్లను ప్రైవేట్ ట్రావెల్స్ పెంచేశాయి. ఏసీ స్లీపర్ క్లాస్ బస్సులపై రూ.3 వేల వరకు చార్జీలను ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు పెంచేశారు. ఎన్నికల నేపథ్యంలో ఏపీలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆ రాష్ట్ర ఓటర్లు స్వస్థలాలకు తరలి వెళ్తున్నారు. ఉద్యోగ, ఉపాధి రీత్యా హైదరాబాద్‌లో స్థిరపడిన వారంతా అక్కడికి బయల్దేరడంతో రోడ్లన్నీ రద్దీగా మారాయి. సొంత వాహనాల్లో వెళ్లేవారితో హైదరాబాద్– విజయవాడ హైవేపై పలుచోట్ల ట్రాఫిక్‌జామ్ అవుతోంది. వారాంతం కావడం, పోలింగ్‌కు కేవలం రెండు రోజులే మిగిలి ఉండటంతో శనివారం వేకువజాము నుంచే హైవేపై భారీ రద్దీ నెలకొంది. ఆయా వాహనాలు విజయవాడ మీదుగా రాజమహేంద్రవరం, విశాఖపట్నం వైపు వెళ్తున్నాయి. పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్డుపైకి చేరుకోవడంతో పలుచోట్ల నెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి. దీంతో హైదరాబాద్ శివారు హయత్‌నగర్ నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ వరకు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది.

## కమలం పువ్వు గుర్తు పై ఓటేసి... ఈటల రాజేందర్ ను గెలిపించండి: జీడీ. బాలచందర్ గౌడ్

**మౌలాలి, మే 11, (ప్రజాజ్యోతి):** ఈ నెల 13వ తేది సోమవారం జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ 'కమలం పువ్వు గుర్తు' పై ఓటేసి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిజేపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈటెల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప కోశాధికారి జీడీ.బాలచందర్ గౌడ్ కోరారు. శని వారం తన కార్యాలయం లో ఆయన



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్య మంలో ఈటెల కీలకభూమిక పోషించారని చెప్పారు. రేపు జరగ నున్న ఎన్నికల్లో బిజేపి ఎంపి అభ్యర్థిగా రాజేందర్ అన్నను భారీ మెజార్టీతోగెలిపించుకుని ఢిల్లీకి పంపిస్తే, ప్రధాని నరేంద్ర మోడీ సహాయంతో మల్కాజిగిరి అభివృద్ధికి కృషి చేస్తారని ఆయన చెప్పారు. దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ మూడవ సారి అధికార పగ్గాలు చేపట్టడం ఖాయమని, ఈ ఎన్నికల్లో బిజేపి ఎన్డీఏ కూటమికి400 పై చిలుకు సీట్లు గెలవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా 12 ఎంపి స్థానాలను బిజేపికైవసం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంటు బిజేపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ను భారీ మెజా ర్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపించే సమయం ఆసన్నమైందన్నారు. ఓటు వజ్రాయుధమని , ఈ నెల 13 వ తేదీన ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. మల్కాజిగిరిలో బిజేపి పార్టీకి ఒక్కసారైనా అవకాశం ఇవ్వాలని, అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామన్నారు.కమలం పువ్వు గుర్తుపై ఓటు..మల్కాజిగిరి అభివృద్ధికి చోటు అని ఈటల రాజేందర్ ను ఆశీర్వదించి, గెలిపించా లని జీడీ. బాలచందర్ గౌడ్ మల్కాజిగిరి పార్ల మెంట్ నియోజక వర్గం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో మూడో సారి ప్రభుత్వం ఏర్పాటు ఖాయం

### మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు

**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :**
సిద్దిపేట పట్టణం లో ఎలక్షన్ ప్రచారంలో భాగంగా శనివారం బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సిద్దిపేట పాత బస్టాండ్ వద్ద మెదక్ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ గడ్డపై బిజెపి జెండా ఎగురవేయడం ఖాయం అన్నారు.సారు లేరు ..కారులేదు..ఢిల్లీలో సర్కార్ రాదు..వెంకట్రామిరెడ్డి ఎటు పోతడో తెల్వదు అని ఎద్దేవ చేశారు.కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో మూడో





సారి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులతో కలిసి దుబ్బాకలో డబ్బులు పంచి గెలిచిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదీ అన్నారు. కామారెడ్డిలో బీజేపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయిన మాజీ సీఎం కేసీఆర్ ఎంపీ ఎన్నికల్లో 17 సీట్లలో అభ్యర్థులను ఏలా గెలిపిస్తాడన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు ఫాంహౌస్ కు పంపించారన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి,గోనె మార్కండేయులు, పాల్గొన్నారు. బాసంగారి వెంకన్న, కోడూరి నరేష్, ఉపేందర్ రావు, బొమ్మగోని పద్మ లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్కాం స్టార్లు అంతా కాంగ్రెస్ లోనే..

### స్కాంలు కావాలా స్కీంలు కావాలా
### కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లు పంది కొక్కుల్లా దోచుకుండ్రు
### బిజెపి రాష్ట్ర నాయకులు చీకొటి ప్రవీణ్, ఆకుల విజయ

**మెదక్ ప్రజాజ్యోతి :**
దేశంలోని స్కాం స్టార్లు అంతా కాంగ్రెస్ లోనే ఉన్నారని బిజెపి రాష్ట్ర నాయకులు చీకోటి ప్రవీణ్, ఆకుల విజయ పేర్కొన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ జోకర్ పార్టీ అయిందని, అద్దంకి దయాకర్ కు దిమాక్ లేకుండా అయిపోయిందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఎంఐఎం లత్కోర్ పార్టీ అని తెలంగాణలో కాషాయం రెపరెపలాడుతుంటే మండుతుందన్నారు. ఎవరిని ఎలా కంట్రోల్ చేయాలో బిజెపి కి తెలుసు అని తెలిపారు. రామనామం అనే హక్కు బిజెపి కార్యకర్తలకు ఉందన్నారు. హిందువుల మనోభావాలను కించపరుస్తూ ఉంటే కాంగ్రెస్ లో ఉన్న హిందువులకు సోయి, సిగ్గు అనేది లేదా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు ఏం చేశారని ప్రశ్నించారు. మోడీ ట్రిపుల్ తలాక్ తెచ్చి ముస్లిం మహిళలకు బరోసా కల్పించారన్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్నన్ని రోజులు మద్యం నదుల్లా ప్రవాహించిందన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాలు కేసీఆర్ ఎవరికిచ్చారని ప్రశ్నించారు. లిక్కర్ స్కాంలో కవిత ఊచలు లెక్కపెడుతుందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులకు ఎక్కడ విలువ ఉందని అడిగారు. ఉద్యమ



ద్రోహులకు మంత్రి పదవులు ఇచ్చారని దుయ్యబట్టారు. కేసీఆర్ జూటా మాటలు చెప్పి పదేళ్లు పంది కొక్కుల కంటే ఎక్కువ దోచుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ మీద కోపంతో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ కు ఓట్లు వేశారని వెల్లడించారు. దొంగ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. స్కాం లు కావాలా స్కీం లు కావాలో ప్రజలు తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రజా నాయకుడు రఘునందన్ రావు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పంజా విజయ్ కుమార్, నాయిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ లో బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచార ర్యాలీ

### మన్నె శ్రీనివాస్ రెడ్డిని ఎంపీగా గెలిపించండి: మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 11 (ప్రజా జ్యోతి):**
లోక్ సభ ఎన్నికల్లో పాలమూరు ఎంపీగా బిఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డికి



మద్దతు ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో శనివారం చివరి రోజు కావడంతో రోజు మక్తల్ పట్టణంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రచార ర్యాలీ నిర్వహించారు. ప్రధాన రహదారి వెంబడి దుకాణదారుల కలుసుకొని మద్దతు కోరారు. ఈ సందర్భంగా చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి ఐదు నెలల్లోనే బాధపడుతున్నారని అన్నారు.ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్కటి అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేశామా అని తెలంగాణ ప్రజలు మదన పడుతున్నారని పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ సాధించి 10 ఏళ్లలో ఎంత అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ బిజెపిలకు ఓటు వేయడం అంటే అభివృద్ధి నిరోధకులకు మద్దతు ఇచ్చినట్లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పి.నరసింహ గౌడ్,కే.రాజేష్ కుమార్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు లలితమ్మ, రాజుల ఆశిరెడ్డి,అన్వర్ హుస్సేన్ ,పసుల విష్ణువర్ధన్ రెడ్డి ,మారుతి గౌడ్, ఎలిగండ్ల బాలప్ప ,సోం భూపాల్ గౌడ్, జె.సాగర్, ఈశ్వర్ యాదవ్,శివారెడ్డి, మన్నన్ తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ బలగాల మోహరింపు

**మహబూబ్ నగర్ మే 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
సాయుధ బలగాల మోహరించాయని, సోమ వారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. ప్రజల్లో ఎన్నికల పట్ల అత్మవిశ్వాసం కలిగేలా సి ఐ ఎస్ ఎఫ్ కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నందు పాల్గొని, ఎన్నికల బందోబస్తు పోలీసు సిబ్బందికి శని వారం జిల్లా ఎస్పీ బ్రీఫింగ్ నిర్వహించారు. ఈసందర్భగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మే 13వ తేదీన జరగనున్న పోలింగ్ సందర్భంగా ఈ వివిం ల తరలింపు, పోలింగ్ కేంద్రాల వద్ద మరియు తిరిగి ఈవివిం లు స్ట్రాంగ్ రూమ్ కి చేరే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంమైన వాతావరణంలో ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యంగా అధికారులు సిబ్బంది ఎన్నికల విధుల నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ పట్ల, చేయవలసిన విధుల పట్ల, మొబైల్ పార్టీల నందు, పోలింగ్ సమయం పట్ల వివిధ అంశాలతో కూడిన పూర్తి అవగాహనను సిబ్బందికి అందించడం జరిగింది. పోలింగ్ స్టేషన్ల వద్ద 144 సెక్షన్ వుంటుంది కాబట్టి ప్రజలకు 100 మీటర్ల పరిధిలో గూమి కూడకుండా, ప్రజలు క్రమబద్ధీకరణతో క్యూలైన్లను పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడాలని సూచించారు. ప్రతి ఒక్క సిబ్బంది వద్ద తాము నిర్వహించే పోలింగ్ స్టేషన్ పరిధిలో వచ్చే ఉన్నతాధికారుల మొబైల్ నెంబర్లను ముందుగానే తీసుకోవాలని సూచించారు. రూట్ మొబైల్స్ నందు సిబ్బంది రిసెప్షన్ సెంటర్ కు వచ్చేంతవరకు అప్రమత్తంగా ఉంటూ తమ విధులను పూర్తిగా నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే దగ్గర్లో ఉన్న పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ప్రవర్తించే వ్యక్తులను అదుపులోకి తీసుకుని ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని



సూచించారు. ఏదైనా సమస్య ఉందని సమాచారం వచ్చిన వెంటనే దగ్గర లో ఉన్న రూట్ మొబైల్ సిబ్బంది స్పందించి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మన వంతు కృషి చేయాలని తెలియజేశారు. సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్, అదనపు ఎస్పీ రాములు, అదనపు ఎస్పి సురేష్ కుమార్, డీఎస్పీ లు వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, శ్రీనివాసులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## డిల్లీ స్థాయిలో సియం ప్రతిష్ట పెంచుదాం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్

**మహబూబ్ నగర్ మే 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )** డిల్లీ స్థాయిలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టను పెంచుదాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శని వారం మెట్టుగడ్డ నుంచి న్యూటౌన్, వన్



టౌన్, పాన్ చౌరస్తా గడియారం, తెలంగాణ చౌరస్తా మీదుగా ఎర్రసత్యం చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ ప్రజలు వివేకవంతులు, విజ్ఞత కలిగిన వారు సరియైన సమయంలో సరియైన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. మన పాలమూరు గౌరవం నాడు కరువు జిల్లాగా గుర్తింపు పొందింది కానీ నేడు ఓ యోధుడి వల్ల ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది ఆ యోధుడు ఎవరో కాదు మన పాలమూరు ముద్దు బిడ్డ రేవంత్ రెడ్డి అని ఆయన స్పష్టం చేశారు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఒక రాక్షసుడి పాలనను పాతర చేసింద్రు, ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో మరోసారి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని, ఆ గెలుపు తో మహబూబ్ నగర్ జిల్లా ను అభివృద్ధి చేసుకొందాం అని ఆయన అన్నారు. మన పాలమూరు బిడ్డ మూడు నెలల లోపే పది వేల కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు వచ్చే ఐదు సంవత్సరాలలో చేసుకుందామని ఆయన స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డికి మనం అండగా నిలిచి వంశీచంద్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, ఎన్.పి వెంకటేష్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, ఆజ్మత్ ఆలి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రచారం పరిసమాప్తం చేస్తూ ఉత్తర్వులు జారీ

**- ఉల్లంఘిస్తే క్రిమినల్ కోడ్ యాక్ట్ కింద చర్యలు తప్పవు**

**- జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్**

**వనపర్తి టౌన్, మే 11 (ప్రజా జ్యోతి):**
వనపర్తి జిల్లాలో మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల ప్రవర్తనా నియావళి, క్రిమినల్ కోడ్ యాక్ట్ సెక్షన్ 144 ప్రకారం మే, 11 శనివారం సాయంత్రం 6 గంటల నుండి రాజకీయ పార్టీల ప్రచారం పరిసమాప్తం చేస్తూ జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ నేడు ఉత్తర్వులు జారి చేశారు. శనివారం సాయంత్రం 6.00 గంటల తర్వాత అభ్యర్థులకు ప్రచారం చేయడానికి వచ్చిన ఇతర ప్రాంతం వారు నియోజకవర్గం వదలి వెళ్లిపోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శనివారం సాయంత్రం 6.00 గంటల నుండి పోలింగ్ రోజు సోమవారం సాయంత్రం 6 గంటల వరకు లిక్కర్ శాపులు, కల్లు దుకాణాలు అన్ని మూసి ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా కౌంటింగ్ రోజు అయిన జూన్ 4వ తేదీన ఉదయం నుండి కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు మద్యం షాపులు మూసి ఉంచే విధంగా ఉత్తర్వులు జారీ చేసారు. పోలింగ్ రోజున బూత్ ల వద్ద 100 గజాల పరిధిలో గుమికూడటం, ప్రచారం చేయడం లాంటివి నిషేధం. నేటి సాయంత్రం నుండి 5 మందికి మించి ఒకచోట గుమికుడటం నిషేధం. పై ఉత్తర్వుల్లో జారీ చేసిన నిషేధాజ్ఞలు ఎవరైనా ఉల్లంఘిస్తే క్రిమినల్ కోడ్ యాక్ట్ కింద చర్యలు తప్పవని హెచ్చరించారు.




# బిజెపి,బిఆర్ఎస్ పార్టీలతో తెలంగాణకు ఒరిగిందేమీ లేదు

### బిజెపి పై పైన జై శ్రీరామ్ లోలోన రిజర్వేషన్ల రద్దుకు కుట్ర
### మాతృమూర్తులను అవమానించిన బండి సంజయ్
### ఉనికి కోల్పోయిన బిఆర్ఎస్: వెలిచాల రాజేందర్ రావు గెలుపు ఖాయం
### రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, మే 11 ( ప్రజా జ్యోతి) :
కేంద్రంలో పదేళ్లు పాలన చేసిన బిజెపి పార్టీతో, రాష్ట్రంలో పదేళ్లు పాలన చేసిన బిఆర్ఎస్ పార్టీలతో తెలంగాణ రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. శనివారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా ఏ విధంగా ఆశీర్వదించారు అదేవిధంగా పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను ఆశీర్వదించి గెలిపించాలని ఒటరు మహాశయులకు విజ్ఞప్తి చేశారు. మీ ఆశీర్వాదంతో ఎమ్మెల్యేనయ్యా రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించనని మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత రవాణా సౌకర్యం రావడం సంతోషకరమని అన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షల వరకు ఉచిత వైద్యం వంటి హామీలను అమలు చేస్తున్నామని ఎన్నికల కోడ్ పూర్తికాగానే రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా 160 గ్రామాలలో అర్హులైన 3,500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని తెలిపారు. పెన్షన్లు, ఆగస్టు లో రుణమాఫీ చేయడం జరుగుతుందని, గౌరవెల్లి ప్రాజెక్టు క్రింద రైతులకు సాగునీరు అందించేందుకు కాలువల నిర్మాణానికి భూ సేకరణ చేయడంతో పాటు నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తానని, ప్రతి ఎకరానికి నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. మాజీ మంత్రి హరీష్ హుస్నాబాద్ లో మెడికల్ కాలేజీ మంజూరు పై మాట్లాడడం ఆయన అవగాహన రహిత్యానికి అద్దం పడుతుందని సిద్దిపేటలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి 9 సంవత్సరాలు పట్టిందని ఐదు నెలలు గడవకుండానే మెడికల్ కాలేజీ అంశం పై మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు.మెడికల్ కాలేజీ నిర్మాణానికి స్థల సేకరణ ప్రతిపాదనలు పూర్తి చేశామని, హుస్నాబాద్ పట్టణంలోని 100 పడకల ఆసుపత్రి ని 250 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దామని అన్నారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ పార్లమెంట్ సభ్యుడిగా, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా పనిచేసి హుస్నాబాద్ ప్రజలకు వెంట్రుక మందం పనిచేయలేదని విమర్శించారు. మరో పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ స్త్రీ జాతిని అవమానించే విధంగా పేగు బంధం పై మాట్లాడం సిగ్గుచేటని అన్నారు. రాముడి పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ నిత్యం మందు మాంసం లేకుండా గడపని వ్యక్తి బండి సంజయ్ అని, తాను నికాసైన శాకాహారవ్యక్తిని దైవభక్తి, మాతృభక్తి కలిగిన వాడినని, తన తల్లికి ఎటు వెళ్లిన పాదాభివందనం చేసిన తన అనంతరమే బయటకు వెళ్తానని అన్నారు. గోవును దేవునిగా పూజిస్తామని గొప్పలు పలికే



నరేంద్ర మోడీ పాలనలో గోమాంస ఎగుమతులు పెరిగాయని ఎగుమతులు చేసే సంస్థలన్నీ ఆర్ఎస్ఎస్ సంస్థలేనని అన్నారు. గడచిన ఐదేళ్లలో బండి సంజయ్ ఒక్క పని చేయక పోగా ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పై విషం చిమ్మితే వత్తాసు పలికాడని అలాంటి బండికి ఈ ప్రాంత ప్రజలు ఎలా ఓట్లు ఇస్తారని ప్రశ్నించారు. బిజెపి గెలిస్తే రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు కుట్రలు పండుతుందని పైపైన జై శ్రీరామ్ అంటూ లోలోన రిజర్వేషన్ల రద్దుకు కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు. ఓవైపు బిజెపి మరోవైపు కేసీఆర్ ప్రజాస్వామ్యంగా ఎన్నికైన ప్రభుత్వం కూలిపోతుందని ఎలా కూల్చాలని కుట్రలకు తెర లేపారని కాంగ్రెస్ ను టచ్ చేస్తే ప్రజాగ్రహంతో మాడి మసైపోతారని హెచ్చరించారు. కరీంనగర్ నియోజకవర్గంలో వెలిచాల రాజేందర్ రావు గెలుపు ఖాయమైందని హుస్నాబాద్ పర్యటనలో మాజీ మంత్రి హరీష్ రావు సైతం కాంగ్రెస్ కు ఓటు వేయమని చెప్పారని తెలిపారు.

# లోక్ సభ ఎన్నికలకు కట్టుదిడ్డమైన భద్రత

- శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి 1233 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు
- క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నజర్: జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, ఐపీఎస్

**వనపర్తి టౌన్, మే 11 (ప్రజా జ్యోతి):**
అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే లోక్ సభ ఎన్నికలకు కూడా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి



చేశామని జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, ఐపీఎస్ పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా పోలిస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేస్తున్నామని జిల్లా ఎస్పి తెలిపారు. తద్వారా జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పిస్తున్నామన్నారు. శాంతియుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో 1233 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు. ప్రతి మండలానికి ఇన్స్పెక్టర్ స్థాయి అధికరితో ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, రూట్ మొబైల్స్, 61 క్విక్ రియాక్షన్ టీమ్స్ (%ు=ు%)/ స్ట్రయికింగ్ ఫోర్స్ టీమ్స్ 15, స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ 04 , కేంద్ర బలగాలు, కర్ణాటక హొూమ్ గార్డ్స్ -300 మంది, అంతే కాకుండా పోలింగ్ స్టేషన్లో %చీజజ /చీూ% వాలంటీర్ కూడా ఉపయోగిస్తామని అన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వివరాలు: జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషను లు 556, సాధారణ పోలింగ్ స్టేషన్లు 453, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 103.

స్వాధీన పరుచుకున్న వివరాలు : ఇప్పటివరకు స్వాధీనపరచుకున్న నగదు 1,40,78,000 /- రూపాయలు. లిక్కర్ లీటర్ల లో 2523 సుమారుగా అంచనా విలువ 12,31000 /-రూపాయలు, సీజ్ చేసినా నగదు, లిక్కర్, విలువ మొత్తం విలువ 1,53,09000 /- రూపాయలు, జిల్లాలో ఇప్పటివరకు బైండోవర్ చేయబడిన వ్యక్తులు 2602, గతంలో ఎలక్ట్రోరల్ నేరాలకు పాల్పడ్డ వ్యక్తులను అందులో సహకరించిన వ్యక్తులను బైండోవర్ చేయడమైనదని, రౌడీ షీట్ కలిగిన వారిని కూడా ముందస్తుగా బైండోవర్ చేయడం జరిగిందన్నారు. 19 %చీదీఔ% లు ఎగ్జిక్యూట్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనాలపై కఠినంగా ఉన్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి ఇప్పటివరకు జిలాల్లో ఎన్నికల నియామావళి ఉల్లంఘన కేసులు 02 నమోదు కావడం జరుగుతుందన్నారు. లైసెన్సుడు ఆయుధముల డిపాజిట్ : ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నియామవళి అనుసారంగా 184 లైసెన్సు కలిగిన ఆయుధములు అన్నియు డిపాజిట్ చేయడం జరిగిందనీ, అండర్ సెక్షన్ 144 %జతీ.జూఎ% అనుసరించి నిషేధాజ్ఞలు జారీ చేయడం జరిగిందనీ తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన వారు స్థానికంగా ఎవరు ఉందరాదని, లాడ్జీలు, గెస్ట్‌హౌస్‌లు, హొటళ్ళలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు, రాజకీయ పార్టీల వారు ఉండకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఈవియంలు పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

**మహబూబ్ నగర్ మే 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జిల్లా కేంద్రం లో మహబూబ్ నగర్ నియోజకవర్గం కు సంబంధించి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం లో ఆదివారం ఈ.వి.యం.లు, పోలింగ్ మెటీరియల్ పంపిణీ కి ఏర్పాట్లను సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా, జిల్లా ఎన్నికల అధికారి జి.రవి నాయక్ పరిశీలించారు.



## కారు గుర్తుకే ఓటు వేద్దాం మన్నే సిన్నన్న నే గెలుపించుకుందాం

**మహబూబ్ నగర్ మే 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
కారు గుర్తుకు ఓటు వేద్దాం మన్నే సిన్నన్న నే గెలుపించుకుందాం అని మాజీ మంత్రి విరసనొల్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శని వారం జిల్లా ప్రధాన కూడలిలైన మార్కెట్,



పాన్ చౌరస్తా, రాం మందిర్, గడియారం చౌరస్తా లో పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా మాజీ మంత్రి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే 13వ తరీఖున జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని, గెలిపిస్తే మన పాలమూరు గళాన్ని పార్లమెంట్ లో వినపిస్తానని, పాలమూరు పార్లమెంటు నియోజక వర్గంలో మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, రైతులు, మహిళలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాల్గొని మద్దతు తెలిపారు.

### వాహనాల తనిఖీల్లో 7 లక్షల రూపాయలు పట్టివేత

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 11 (ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని నర్వ



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ చౌరస్తాలో పోలీసులు,ఎస్ ఎస్ టి టీమ్ వాహనాలు తనిఖీ నిర్వహించగా మహాలక్ష్మి వైన్స్ వారు పవన్ రెడ్డి, శంకర్ రెడ్డిల వాహనాలు తనిఖీ నిర్వహించగా వారి వద్ద నుండి 7 లక్షల రూపాయలను పట్టుకొని విచారించగా వారూ వైన్స్ కు సంబంధించిన డబ్బులుగా తెలిపారు. అట్టి అమౌంట్ కి ఎలాంటి రసీదు లేనందున అట్టి డబ్బులను సీజ్ చేసి గ్రీవియస్ కమిటీకి పంపించడం జరిగిందని నర్వ ఎస్సై కుర్మయ్య తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరైనా 50 వేల రూపాయల కంటే ఎక్కువగా డబ్బులను తీసుకువెళ్ళ రాదని ఒక వేళ తీసుకెళ్తే వాటికి సంబంధించిన తగు పత్రాలు కలిగి ఉండాలని లేని యెడల అమౌంట్ సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

# వనపర్తి జిల్లాలో పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

### – జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి టౌన్, మే 11 (ప్రజా జ్యోతి): మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు వనపర్తి జిల్లాలో సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నేడొక ప్రకటనలో తెలిపారు. శనివారం నాగర్ కర్నూల్ ఐడీఓసీలో ఎన్నికల సాధారణ పరిశీలకులు, మూడు జిల్లాల ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పోలింగ్ సిబ్బందిని మూడవ ర్యాండ్ మైజేషన్ ద్వారా పోలింగ్ నిర్వహణ విధులు కేటాయించారు. వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 296 పోలింగ్ కేంద్రాలు 11 ఆగ్జిలరీ పోలింగ్ కేంద్రాలు వెరసి 307 పోలింగ్ కేంద్రాలకు 20 శాతం అదనంతో 1476 మంది పోలింగ్ సిబ్బందిని కేటాయించారు. 369 ప్రిసైడింగ్ అధికారులు, 369 సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 738 ఓపీవోలను తీసుకున్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో మొత్తం 17,38,254 మంది ఓటర్లు ఉండగా అందులో మహిళలు 873340 ఓటర్లు, పురుషులు 864875 మంది ఇతరులు 39 మంది ఓటర్లు ఉన్నారు. వనపర్తి నియోజకవర్గంలో 2,73,863 మంది ఓటర్లు ఉండగా వారిలో 1,35,876 మంది పురుషులు, 1,37,984 మంది మహిళలు, 3 ట్రాన్స్ జెండర్ ఓటర్లు ఉన్నారు. ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది తో పాటు కేంద్ర సాయుధ బలగాలను మోహరించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో సి.సి.కెమెరాలు, వెబ్ కెమెరాలు, అవసరమైన చోట వీడియో తీయించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా వనపర్తి నియోజకవర్గంలో మొత్తం 307 పోలింగ్ స్టేషన్లకు 32 రూట్లను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో హోం ఓటింగ్ కోసం 269 మంది(162 మంది పీడబ్ల్యూడీ, 103 సీనియర్ సిటిజన్స్) దరఖాస్తు చేసుకోగా 254 మంది తమ ఓటు హక్కును తమ ఇంటి వద్దనే ఓటు వినియోగించుకున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, అత్యవసర సేవలు నిర్వహించే సిబ్బంది 2718 మంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఫెసిలిటేశన్ సెంటర్ లో వినియోగించుకున్నారు. ఓటర్లను ఆకర్షించడానికి వనపర్తి జిల్లాలో 7 మోడల్ పోలింగ్ కేంద్రాలు, 5 మహిళా పోలింగ్ కేంద్రాలు, 1యువ ఓటర్లు మరొకటి దివ్యాంగుల పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.



మోడల్ పోలింగ్ కేంద్రాల వివరాలు -7 పోలింగ్ కేంద్రం సంఖ్య 149 మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, అచ్చుతపూర్, మండల పరిషత్ ప్రాథమిక పాటశాల బుద్దారం పి. ఎస్.నెం.259, పోలింగ్ కేంద్రం సంఖ్య 277 మండల పరిషత్ ప్రాథమికోన్నత పాటశాల, కేశం పేట, పోలింగ్ కేంద్రం సంఖ్య 189 మండల పరిషత్ ప్రాథమిక పాటశాల కంచిరావు పల్లి, 231- మండల పరిషత్ ప్రాథమిక పాటశాల వెంకట పూర్, 68- మండల పరిషత్ ప్రాథమిక పాటశాల వీరాయపల్లి, 29- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఘనపూర్ ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా గ్రంధాలయ కార్యాలయం (రాజీవ్ చౌక్) వనపర్తి లో యూత్ పోలింగ్ స్టేషన్ 118 ఏర్పాటు చేసారు. బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల 144 వనపర్తి లో దివ్యాంగుల పోలింగ్ కేంద్రం ఏర్పాటు. మహిళా పోలింగ్ కేంద్రాలు - 5 పోలింగ్ కేంద్రం సంఖ్య 110 హరిజనవాడ, వనపర్తి, 125కార్యనిర్వహక సబ్ డివిజన్ ఇంజనీరు ఆఫీసు వనపర్తి, 128- మహిళా సమాఖ్య భవన్ (ఫైర్ స్టేషన్ రోడ్డు) వనపర్తి, 119- జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,138- మండల పరిషత్ ప్రాథమిక పాటశాల కే.డి.ఆర్. నగర్, వనపర్తి లో ఆకర్షణీయంగా తయారు చేసి సిద్ధం చేయడం జరిగిందన్నారు.

# కబ్జా కోర్ నియంతకు మరోసారి బుద్ది చెబుదాం

### – వనపర్తి నియోజకవర్గంలో మల్లు రవికి 50వేల ఓట్ల మెజార్టీ ఇద్దాం
### – రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసి కాంగ్రెస్ రుణం తీర్చుకుందాం
### – పెబ్బేరులో ఉప ముఖ్యమంత్రి కార్నర్ మీటింగ్ లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి జిల్లా ప్రతినిధి,మే 11 (ప్రజా జ్యోతి):**
గత ఏడాది నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తిలో విచ్చలవిడిగా




అవినీతి, కబ్జా కోరు నియంత పాలనను సాగించిన ఓ వ్యక్తిని వనపర్తి నియోజకవర్గ ఓటర్లు ఇంటికి పంపి,కాంగ్రెస్ అభ్యర్థి మేఘారెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపారని ఈ ఎన్నికల్లో కూడా మరోసారి నియంత కబ్జా కోరుకు ఓటుతో బుద్ది చెప్పాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు.శనివారం సాయంత్రం వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ కార్నర్ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డా.మల్లు రవి కి మద్ధతుగా ప్రచారం నిర్వహించి,హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గ ప్రజలు 25,400 ఓట్ల మెజార్టీతో తనను గెలిపించారని ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి బూతులో 3 నుంచి 400 మెజార్టీ ఇచ్చి నియోజకవర్గం నుంచి 50వేల మెజార్టీని ఇద్దామని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ తనయుడు రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ రుణం తీర్చుకోవాల్సిన సమయం వచ్చిందని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.రాహుల్ గాంధీ ప్రధాని అయితే ఆయన మంత్రి వర్గంలో మల్లు రవి కేంద్ర క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు చేపడతారని,అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నిధులతో వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునేందుకు వీలుంటుందని నియోజకవర్గ ప్రజలందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డి,అభ్యర్థి మల్లు రవి,డీసీసీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్,పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బూటకపు వాగ్దానాల ద్వారా మోసపోయి అభివృద్ధినకి దూరం

**రెండు తరాలకు సరిపడ అభివృద్ధి సాదించినాం**
**వనపర్తిలో నిరంజన్ రెడ్డి ర్యాలీకి పోటెత్తిన జనం**

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 11(ప్రజా జ్యోతి):**
గత ఎన్నికలలో కాంగ్రెస్ చేసిన బూటకపు వాగ్దానాల ద్వారా మోసపోయి వనపర్తి అభివృద్ధిని దూరం చేసుకున్నామని మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి అన్నారు.శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఆయన నిర్వహించిన ప్రచార ర్యాలీకి జనం పోటేత్తారు. అడుగు అడుగునా పూలుజల్లి సన్మానం చేశారు.వనపర్తిలోని జమ్మిచెట్టు నుంచి ప్రారంభమైన ర్యాలీ గాంధీచౌక్,అంబేద్కర్ చౌరస్తా,సంతాబజార్, పీర్లగుట్టా, చందాపూర్ రోడ్,రామాలయం వరకు చేరుకొని కార్నర్ మీటింగ్ లో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలరోజుల నుండి ప్రచారంలో పాల్గొన్న నాయకులకు,కార్యకర్తలకు,ప్రజలకు ధన్యవాదాలు



తెలియజేస్తూ ప్రచారం ముగిసింది కాబట్టి ప్రజలు ఒక కార్యదక్షకుడు ప్రవీణ్ కుమార్ ను గెలిపించుకోవాలన్నారు.పట్టణములో దశాబ్దాల కల రోడ్ల విస్తరణ,చెరువుల మరమ్మతు ద్వారా సాగు నీరు,శాశ్వత మంచి నీళ్ళు,ఉన్నత విద్యాలయాలు,జిల్లా స్థాపన ద్వారా అన్ని కార్యాలయాలు సాదించినామని అన్నారు.కాంగ్రెస్ చేసిన బూటకపు వాగ్దానాలు ఒకసారి గుర్తుచేసుకుని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.రైతు భీమా 10లక్షలు, రైతు బంధు 15వేలు, రైతు ఋణ మాఫీ 2లక్షలు, మహిళకు 2500, ఆసరా పింఛన్లు 4వేలు,కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం,యువతులకు స్కూటీలు,యువతకు ఉద్యోగావకాశాలు, నిరుద్యోగ భృతి, ధాన్యం కొనుగోలుపై 500బోనస్, ఉచిత కరెంటు,గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసింది అని అన్నారు.కావున కేసీఆర్ ఆశీర్వదించిన ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటిశ్రీధర్, గ్రంధాలయ మాజీ చైర్మన్ బి.లక్ష్మయ్య,పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,గంధం బాలపీరు,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్లఅశోక్,పట్టణ ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి,మైనారిటీ నాయకులు గులాం ఖాదర్ ఖాన్, జో హేబ్ హుస్సేన్,యువత అధ్యక్షులు గిరి,మహిళా అధ్యక్షురాలు నాగమ్మ,నందిమల్ల శారద, కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ,బండారు కృష్ణ,కంచెరవి, నాగన్న యాదవ్, ఉంగులం అలేఖ్య తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,స్టార్ రహీమ్, పాషా,చిట్యాల.రాము పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఎంఐఎంను తరిమే శక్తి బీజేపీ కే ఉంది: కేంద్ర హెూంమంత్రి అమిత్ షా

**శేరిలింగంపల్లి,మే11మే(ప్రజాజ్యోతి):**
అయోధ్య రామమందిరం విషయంలో 70 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ నాన్చుతూ ఏమీ చేయలేక పోయిందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా విమర్శించారు.కానీ ప్రధాని మోడీ మాత్రం రెండోసారి



అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో రామ్ మందిర నిర్మించారని హర్షం వ్యక్తంచేశారు. కనీసం ప్రాణ ప్రతిష్ట సమయంలోనూ కాంగ్రెస్ నేతలు పాల్గొన లేదని గుర్తుచేశారు. మజ్లిస్ ఓటు బ్యాంకుకు రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ఆరోపించారు.బీజేపీ మాత్రం ఓటు బ్యాంకు కోసం ఎన్నడూ భయపడలేదని స్పష్టంచేశారు.తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయలేదని విమర్శించారు. మరో వైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటే అని దుయ్యబట్టారు.కాంగ్రెస్, మజ్లిస్ ను రాష్ట్రం నుంచి తరిమే శక్తి బీఆర్ఎస్ కు లేదని, కేవలం బీజేపీ కే ఉందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి అడ్డా గా మారిందని ఫైర్ అయ్యారు.సర్జికల్ స్ట్రైక్స్ గురించి రేవంత్ రెడ్డి తమాషాగా మాట్లాడుతున్నారని అమిత్ షా మండి పడ్డారు.సర్జికల్ సైక్స్ చేసే ధైర్యం కాంగ్రెస్ కు లేదన్నారు. సర్జికల్ స్ట్రైక్ ద్వారా పాకిస్తాన్ లోని ఉగ్రవాదులను ఏరిపారే శామని స్పష్టంచేశారు. చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఇవాళ వికారాబాద్ లో జరిగిన బీజేపీ జనసభలో ఆయన మాట్లాడుతూ..పాక్ ఆక్రమిత ప్రాంతం భారత్ ఆధీనంలోనే ఉంటుందని, బీజేపీ ఉన్నంత వరకు పీఓకే ను పాకిస్తాన్ వశం కాకుండా చూస్తుందని తెలిపారు.కాశ్మీర్ ఎప్పటికీ భారత్లో అంతర్భాగంగానే ఉంటుందన్నారు.
తెలంగాణ ప్రజలకు కశ్మీర్ తో పని ఏమిటని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, తెలంగాణ ప్రజలు కశ్మీర్ కోసం ప్రాణ త్యాగానికి సిద్ద పడుతారని చెప్పారు. దేశంలో ఉగ్రవాద నిర్మూలనకు ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని,కాంగ్రెస్ పార్టీ మాత్రం ఉగ్ర వాదులను కాపాడుతూ వచ్చిందని ఆరోపించారు.ప్రధాని మోడీపై ఒక్క అవినీతి మరక లేదని, మోడీ కావాలో.. రాహుల్ గాంధీ కావాలో తేల్చుకోవాలి అని పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ ర్యాలీ..

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**
పార్లమెంటు ఎన్నికల్లో బాగంగా ఈ రోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంటు భారస పార్టీ అభ్యర్థి రాగిడి లక్మారెడ్డి మద్దతుగా కొత్తపేట డివిజన్



పరిధిలోని జైన్ మందిర్ నుంచి మోహన్ నగర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.అలాగే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకులను ఎన్నుకోవాలి అని కోరారు.కావున కారు గుర్తుకు ఓటు వేసి మరింత అభివృద్ధికి పునాదులు వేయాలని కోరారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన తరువాత ప్రజా సమస్యలు గాలికి వదిలేయడం జరిగింది అని అన్నారు.ప్రజలు ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారు అని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్,మహేష్ రెడ్డి,విజయ గౌడ్,ఉదయ్ గౌడ్,రూప,మరియు పలువురు సీనియర్ నాయకులు,ఉద్యమకారులు,మహిళలు,కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాసానిని ఆశీర్వదించండి

– డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి

– బిఆర్ఎస్ తోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమన్న మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్.

– కాసాని జ్ఞానేశ్వర్ కు భారీ మెజార్టీ అందించాలన్న పామేన మాజీ సర్పంచ్ మల్ రెడ్డి, ఇబ్రహీంపల్లి మాజీ సర్పంచ్ మంజుల జంగారెడ్డి.

**చేవెళ్ల మే 11(ప్రజా జ్యోతి):**
పార్లమెంట్ ఎన్నికల్లో చివరి రోజు బిఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా చేవెళ్ల మండలం పామెన, రేగడి ఘనపూర్, దామరగిద్ద, ఇబ్రహీం పల్లి, గ్రామాలలో కారు గుర్తుకే ఓటు వేసి కాసాని గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. పామేన



గ్రామంలో మాజీ సర్పంచ్ మల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజు, ఇబ్రహీం పల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ మంజుల జంగారెడ్డి ఆధ్వర్యంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి కాసాని జ్ఞానేశ్వర్ గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి కాసానిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలో వ్యతిరేకత మొదలైంది అన్నారు. రైతు రుణమాఫీ రైతు భరోసా, కళ్యాణ లక్ష్మి లో భాగంగా తులం బంగారం, మహిళలకు 2500 రూపాయల చదువుకున్న మహిళలకు 4000 స్కూటీలు పింఛన్లు మరెన్నో హామీలు ఏమయ్యాయి ప్రశ్నించారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులను చిత్తు చిత్తుగా ఓడ కొట్టాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలంతా సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని కానీ కాంగ్రెస్ రాగానే కష్టాలు కరెంటు కోతలు మొదలయ్యాయని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మన ప్రాంత సమస్యలను ఢిల్లీ పార్లమెంట్లో వినిపించాలంటే కాసాని జ్ఞానేశ్వర్ కు భారీ మెజార్టీ అందించాలన్నారు. బీసీల ముద్దుబిడ్డ బీసీల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేసిన కాసానికి బీసీలు బలహీన వర్గాలు మైనార్టీ ప్రజలు అండగా ఉండాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి



సాధ్యమవుతుందన్నారు. గ్రామాలలో ప్రజలంతా మరోసారి కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని చేవెళ్లలో రెండుసార్లు బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా గెలిచారని ఈసారి పార్లమెంట్లో కూడా కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయమని అన్నారు. రాష్ట్రంలో బీసీలకు న్యాయం జరగాలంటే కాసాని జ్ఞానేశ్వర్ కు భారీ మెజార్టీ అందించి ఆశీర్వదించి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగలి బాలరాజ్, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు శివారెడ్డి, మండలం ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, చేవెళ్ళ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింలు, మద్దెల చింటూ, దండు సత్యం, ఉద్యమకారుడు శేరి రాజు, బ్యాగరీ నరసింహులు, మాజీ ఏఎంసి డైరెక్టర్ వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, మహేష్, మాజీ సర్పంచ్ నరహరి రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ రాఘవేందర్ రెడ్డి రాజ్ కుమార్ గౌడ్, కసిరె వెంకటేష్, ఎర్రోళ్ల మహేందర్ అరిఫ్ మియా, రాములు, అబ్దుల్ గని, తోట చంద్రశేఖర్ కుమార్, రాజు, గిరిధర్ రెడ్డి, యెల్లెష్, పాండు యాదవ్, కొమురయ్య, ప్రశాంత్, వెంకట్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, యాదయ్య, శ్రీశైలం, తెలుగు వెంకటేష్, మనోహర్, నాగేష్, కరుణాకర్ రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# కాసానికే ముస్లిం మైనార్టీ సంఘాల మద్దతు

## – కాసాని జ్ఞానేశ్వర్ కు అండగా ఉండి గెలిపించుకుంటాం

## – ముస్లిం మైనార్టీ సంఘాల నాయకులు

**చేవెళ్ల మే 11(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల పార్లమెంట్లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు అండగా ఉండి గెలిపించుకుంటామని ముస్లిం మైనార్టీ సంఘాల నాయకులు వెల్లడించారు.చేవెళ్ల మండలంలోని బర్కల రాంరెడ్డి ఫామ్ హౌస్ లో బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అబ్దుల్ గని అధ్యక్షతన ప్రెస్ మీట్ నిర్వహించారు. చేవెళ్లలో ముస్లింల సంపూర్ణ మద్దతు బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ళ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కి ఉంటుందని మైనార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ రాంబాబు యాదవ్, మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ... కాసాని జ్ఞానేశ్వర్ కి ముస్లిం మైనార్టీ సంఘాల మద్దతు ఉంటుందన్నారు.కాసాని జ్ఞానేశ్వర్ 96 బలహీన వర్గాల కులాలను ఐక్యం చేసి వారి అభ్యున్నతికి కోసం కృషి చేశారని గుర్తు చేశారు. చేవెళ్ల పార్లమెంటులో 15 సంవత్సరాల తర్వాత ఒక బీసీ నాయకుడికి అవకాశం వచ్చిందని పార్లమెంట్ పరిధిలో ఉన్న బీసీలంతా ఏకమై బీసీల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ లో భారీ మెజార్టితో గెలిపించుకోవాలన్నారు. కాసానిని గెలిపించి చేవెళ్ల ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. బీసీలను రాజకీయంగా అణచివేస్తున్న పార్టీలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీతోనే ముస్లింల సంక్షేమం అభివృద్ధి సాధ్యమన్నారు. 17 ఎంపీ స్థానాలలో ఐదు ఎంపి స్థానాలు బీసీలకు కేటాయించి బీసీల పట్ల కెసిఆర్ చిత్తశుద్ధిని చూపించారన్నారు. కావున బిఆర్ఎస్ పార్టీకే ముస్లింల అండగా నిలబడి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ ఉప సర్పంచ్ జాఫర్ శంకర్పల్లి



మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ఆరిఫ్, సయ్యద్ అక్రమ్, ఖాదర్, సలీం అఫ్రోజ్, ఇంతియాజ్, ఇనాయత్, సమీర్ పెయిమ్ సయున్దిన్, ఈర్లపల్లి మొయినుద్దీన్, వివిధ మండలాల గ్రామాల ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

నందిగామ, మే 11(ప్రజాజ్యోతి):
కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కొత్తూరు నందిగామ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ అన్నారు శనివారం చేగూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల పనిచేయాలని అన్నారు మహబూబ్నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్ల వంశీచందర్ రెడ్డిని గెలిపించుకుంటే పాలమూరు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని వివరించారు జరగబోయే ఆర్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు ప్రజలందరూ హస్తం గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,వార్డు సభ్యులు యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపు ఖాయం

ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ శ్రీను నాయక్
కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డికి మద్దతుగా భారీ ప్రచారం

**షాద్ నగర్, మే 11(ప్రజాజ్యోతి):** ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని భీమారం గ్రామంలో మరియు తాండలాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం ఎన్నికల చివరి రోజు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా



శ్రీను నాయక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు ఇంటి ఇంటికి నమూనా బ్యాలెట్ ను చూపుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ రేవంత్ రెడ్డి రోడ్డు షోతో ఇక వంశీ చంద్ రెడ్డి గెలుపు లాంచడమే అని నాయకులు అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నిస్వార్థ ప్రజా నాయకుడు చల్లా వంశీచంద్ రెడ్డికి మద్దతుగా నిలబడి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పని చేయాలని ఆయన కోరారు. మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డికు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మహబూబ్ నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిని పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యతను ప్రతి కాంగ్రెస్ అభిమాని, కార్యకర్త, నాయకులు తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లక్ష్మయ్య శేఖర్ సత్యం రతన్ నాయక్ చెన్నయ్య రఘు వీరయ్య భాస్కర్ నాగేష్ యూత్ నాయకులు చెన్నయ్య నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో గెలిచేది రంజిత్ రెడ్డి

- అంతారం కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ బాబు.
- రంజిత్ రెడ్డి కి మద్దతుగా గ్రామంలో గడప గడపకు ప్రచారం

**చేవెళ్ల మే 11(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపిద్దాం అంటూ చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో



ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమానికి టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాములు, పాల్గొని గ్రామంలో ప్రజల వద్దకు వెళ్లి చేతి గుర్తుకే ఓటు వేసి రంజిత్ వేయడం గెలిపించాలని ప్రచారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... చేవెళ్లలో గెలిచేది రంజిత్ రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నందున పార్లమెంట్ కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు. రానున్న రోజుల్లో అనేక సంక్షేమ పథకాలను గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి అందేవిధంగా చొరవ తీసుకుంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులైన వారికి అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తరుణ్, సుధాకర్, నరేందర్, మాణిక్యం, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, రవి కిషోర్, సుధాకర్, సత్యనారాయణ, నగేష్, సంజయ్ గౌడ్, దయాకర్, అనంతయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ రాష్ట్రాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దా ఘనత కేసిఆర్ దే

పాపిరెడ్డి నగర్ లో హెూరెత్తించిన బిఆర్ఎస్ పార్టీ ప్రచారం...
కారు గుర్తుకు ఓటెయ్యండి కాసాని జ్ఞానేశ్వర్ రావు ను గెలిపించండి...
పాపి రెడ్డి నగర్ కాంటేస్టడ్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి...

**కూకట్ పల్లి, మే 11 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని పాపి రెడ్డి నగర్ కాంటేస్టడ్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో కాంటేస్టడ్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గత 15 రోజులుగా గులాబి మయంగా ప్రచారమంలో హెూరెత్తించారు. అదే విధంగా శుక్రవారం సాయంత్రం అదే జోషులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం శేర్లింగంపల్లి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగాలన్న మొదటగా మనం ఎన్నుకున్న స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఉన్నారు అని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈనెల మే 13న జరగబోయే ఎంపీ ఎలక్షన్లో మన బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని అధిక మెజార్టీ ఇచ్చి గెలిపించుకోవాలనీ అన్నారు. దీనివల్ల మనకు ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవచ్చు అని, ప్రతి ఒక్కరూ నిశ్చింతగా ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. మన పనులు ఏమైనా స్థానిక ప్రజాప్రతినిధులు మాత్రమే అభివృద్ధి చేయగలరనీ అన్నారు. భవిష్యత్తులో కూడా చాలా మార్పులు జరగవచ్చు అని బాగా ఆలోచించి అభివృద్ధి చేసేవారిని ముందుకు తీసుకెళ్దాం అని ప్రజలను కోరారు. దీనికి గాను పాపి రెడ్డి నగర్ ప్రజల నుండి మంచి స్పందన లభించిందని అన్నారు. ఈ కార్యక్రమములో మాయ రాజయ్య, ఈరెడ్డీ దేవేందర్ రెడ్డి, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి, దాకురి అక్కి రెడ్డి, తడికల రాజీ రెడ్డి, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, మాయ బాల నరసయ్య, రవీందర్ రెడ్డి, ప్రభాకర్ పద్మశాలి, బుగ్గయ, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ యాదవ్, రాజ నర్సింహా రెడ్డి, బగ్గయ్య, డాకూరు రాజేందర్ రెడ్డి, వీరన్న, శోభా రెడ్డి, టీ వి లక్ష్మమ్మ యాదవ్, ఇంద్ర సేనా రెడ్డి, భూ లక్ష్మి, కరుణ శ్రీ రెడ్డి,



సాయిబాబా, రామ కృష్ణా రెడ్డి, లక్ష్మణ్ మేస్త్రి, యాదగిరి, నారాయణ రెడ్డి, చెన్నయ్య, మధుసూదన్ రెడ్డి, నర్సింహులు, మహేందర్ రెడ్డి, స్వామి, రాములు, మల్లికార్జున, వినయ్, లక్ష్మి, ఐలమ్మ, ఐశ్వర్య, రాజు మరియు ఇతరులు పెద్ద సంఖ్యలో ప్రచారములో పాల్గొన్నారు.

## కాయదిగి కాంగ్రెస్ లోకి బిఆర్ఎస్ ఎంపీటీసీ ఉప సర్పంచ్

- చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జి పామెన భీమ్ భరత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ చేరిక.
- గ్రామాభివృద్ధి కోసమే పార్టీ మారినట్లు వెల్లడించిన సత్య నారాయణ చారి,సరళ విజయ్.

**చేవెళ్ల మే 11 (ప్రజా జ్యోతి):** పార్లమెంటు ఎన్నికల వేళ అధికార పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతూనే ఉంది. శనివారం చేవెళ్ల మండలం అల్లాడ



గ్రామం ఎంపీటీసీ సత్యనారాయణ చారి, పామేన మాజీ ఉపసర్పంచ్ సరళ విజయకుమార్, వార్డు సభ్యులు యాదయ్య, ఎర్రని కొట్టాల వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు. పామెన మాజీ సర్పంచ్ ధవాల్ గారి గోపాల్ రెడ్డి మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ ఆధ్వర్యంలో చేవెళ్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామెన భీమ్ భరత్ సమక్షంలో పార్టీలో చేరారు. భీమ్ భరత్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఇన్చార్జి భీమ్ భరత్ మాట్లాడుతూ... పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నచ్చి వివిధ పార్టీల నాయకులు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఎంపిటిసి సత్యనారాయణ చారి ఉప సర్పంచ్ సరళ విజయ్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నచ్చే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారన్నారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ... ప్రజా సంక్షేమం గ్రామ అభివృద్ధి ఆశించి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు వెల్లడించారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి పామెన అల్లవాడ జాలగూడ గ్రామాల నుండి భారీ మెజారిటీ అందిస్తామన్నారు. నిరంతరం ప్రజలకు అండగా అందుబాటులో ఉంటూ చేవెళ్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేసే రంజిత్ రెడ్డి గెలుపు తథ్యమన్నారు. తమపై నమ్మకంతో తమతో వచ్చిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. ఎంపీటీసీ ఉప సర్పంచులతో పాటు వినోద్ యాదయ్య బక్క మల్లేష్ మహేందర్ అరండ్ల మల్లేష్ సాయి కాంగ్రెస్లో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, కేసారం మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ రెడ్డి, కృష్ణ వెంకటయ్య, రాజేందర్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టితో గెలిపించండి

చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి

**చేవెళ్ల మే 11(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం దామర గిద్ద గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి చేవెళ్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకటరంగారెడ్డి స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జెపి పార్టీ ఎంపీ అభ్యర్థిని కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మోడీ హాయంలో దేశం అభివృద్ధిలో ఎంతో పురోగతి సాధించింది అన్నారు. దేశంలో మోడీ హవా కొనసాగుతుందని ప్రజలంతా మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని మరో మారు దేశ ప్రధానిగా మోడీ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. బిజెపితోనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. మోడీ సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. దేశం కోసం ధర్మం కోసం మరో సారి బీజేపీని గెలిపించాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్లో కొండ విశ్వేశ్వర్ రెడ్డి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. కొండని గెలిపించి మోడీకి కానుక కొండని గెలిపించి మోడీకి కానుక ఇద్దామని అన్నారు. కొండను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మల్గారి వైభవ్ రెడ్డి, మల్లేష్, శేఖర్, చిలుకూరు వెంకటేష్, నాగేష్, నవీన్, మాల వెంకటయ్య శంకరయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భక్తి మార్గం ద్వారానే.. ముక్తి మార్గ%శీ

**మాజీ సర్పంచులు రవి నాయక్,రాందాస్ నాయక్**

**మల్లాపూర్ తండాలో సేవా లాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం**

**కొత్తూరు మే 11 (ప్రజా జ్యోతి)**

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోధనలు అను- సరణీయమని, భక్తి మార్గం ద్వారానే ముక్తి మార్గం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని మాజీ సర్పంచులు రవి నాయక్,రాందాస్ నాయక్ అన్నారు. శనివారం కొత్తూరు మండలం మల్లాపూర్



తాండలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన, మరియమ్మ యాడి(దుర్గామాత) వార్షికోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచులు రవి నాయక్,రాందాస్ నాయక్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుణ్యవచనం, యాగశాల ప్రవేశం, రుత్వివరణం, రక్షాబంధన, అగ్ని ప్రతిష్ట, దేవత మండప ఆరాధన, అఖండ దీపారాధన, గోప్రవేశం, జలదీపావాసం, దాన్య దినవాసం, మంత్రపుష్పం,పూజా కార్యక్రమాలను నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశామని తెలిపారు. పాతికమంది యువకులు మాల ధరించి నిష్ట నియమాలతో కఠోర దీక్ష చేపట్టి రాబోయే 13 వ తారీకు ముగించుకుని మాల విరమణ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం నేటి నుండి ఈ నెల 13 వరకు ఉంటుందని ఆలయ కమిటీ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దశరథ్ నాయక్,పూజారి రమావత్ పాండు నాయక్,ఆలయ చైర్మన్ ఆర్ నరసింహ,మాజీ ఎంపీటీసీ రాధా లక్ష్మణ్ నాయక్,శంకర్ నాయక్,రవి నాయక్,గోపాల్ నాయక్,చందన్ నాయక్,రాజు నాయక్,నారాయణ నాయక్, మాన్య నాయక్,దాసు నాయక్, రాముడు నాయక్,లక్ష్మణ్ నాయక్,రతన్ నాయక్,సూర్య నాయక్,శ్రీను నాయక్,పాండు నాయక్,స్వాములు, ఉండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల గెలుపు ఖాయం భారీ సంఖ్యలో బైకుల ర్యాలీ

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతిప్రతినిధి**

మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ కు మద్దతుగా నేడు హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి వందల సంఖ్యలో బైక్ లతో డివిజన్ లో ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ లో ముఖ్య నేతలతో ఈటెల జమున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కార్పొరేటర్ మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ సెగ్మెంట్లో ఈటల రాజేందర్ అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారని, దేశ ప్రజలందరూ మరోసారి భారతమాత ముద్దుబిడ్డ నరేంద్ర మోడీ ని దేశ ప్రధానిగా కోరుకుంటున్నాను అని వారు తెలిపారు. హయత్ నగర్ వాసులందరు పోలింగ్ లో పాల్గొని పోలింగ్ శాతాన్ని పెంచాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ యొక్క బైక్ ర్యాలీలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బీజేపీ అభిమానులు, పలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# మతోన్మాద మజ్లిస్ కు హైదరాబాద్లో కాలం చెల్లింది

**బీజేపీ విజయాన్ని ఏ రాజకీయ శక్తి ఆపలేదు**

**హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి మాధవీలత ధీమా**

**కార్వాన్ నియోజకవర్గంలో సుడిగాలి ప్రచారం**

**చివరి రోజు విస్తృతంగా బీజేపీ శ్రేణుల బైక్ ర్యాలీ**

**హైదరాబాద్, మే 11 (ప్రజా జ్యోతి) :**

హైదరాబాద్లో మజ్లిసు కాలం చెల్లిందని, బీజేపీ గెలుపును ఎవ్వరూ ఆపలేరని హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ ఎంపీ అభ్యర్థిణి కొంపెల్ల మాధవీలత ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో చివరి రోజు శనివారం మాధవీలత స్థానిక కార్వాన్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ గోవర్ధన్, గోల్కొండ జిల్లా బీజేపీ ప్రధానకార్యదర్శి దిజ్వర్సింగ్, గోల్కొండ జిల్లా జాయింట్ కన్వీనర్ బి.శివకుమార్ యాదవ్, కట్ట నర్సింగ్ రావు, జియాగూడ డివిజన్ అధ్యక్షుడు జె.లక్ష్మీనారాయణ తదితరులతో కలిసి పురానాపూల్ ధోబీఘాట్ సమీపంలోని చారిత్రాత్మక హనుమాన్ దేవాలయం నుంచి బీజేపీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ నేతలు, కార్యకర్తలు బైక్ పై తరలగా మాధవీలత ఓపెన్ టాప్ జీపుపై ఓటర్లకు అభివాదం చేస్తూ ప్రచారం కొనసాగించారు. జియాగూడ బైపాస్ రోడ్డు, సంజయ్ నగర్, 2బీహెచ్కె కాలనీ, ఎంసిహెచ్ కాలనీ, కేశవస్వామినగర్, ఇందిరానగర్, డోర్ బస్తీ, దుర్గానగర్, భీమ్ నగర్ చౌరస్తా, జియాగూడ మెయిన్ రోడ్, కుల్సుంపురా తదితర ప్రాంతాల మీదుగా మాధవీలత ఎన్నికల ప్రచార బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవీలత మాట్లాడుతూ రజాకార్ల వారసత్వపార్టీ నుంచి ఎన్నికల బరిలో నిలిచిన అసదుద్దీన్ ఒవైసీని ఈసారి ఎన్నికల్లో చిత్తుగా ఓడించి ఇంటికి సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందని విమర్శించారు. ఇందుకోసం ఓట్లు చీలకుండా ఓటర్లు సమిష్టిగా బీజేపీ పార్టీకే ఓటేసి ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వాన్ని బలపర్చాలని పిలుపునిచ్చారు. బీజేపీని గెలిపిస్తేనే హైదరాబాద్లో ముఖ్యంగా పాతబస్తీలో అభివృద్ధి, శాంతిసంక్షేమాలు విరాజిల్లుతాయన్న వాస్తవాన్ని అన్ని వర్గాల ఓటర్లు గుర్తించి కమలం గుర్తుకే ఓటేసి తనను ఎంపీగా గెలిపించాలని మాధవీలత ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో భాజపా కార్వాన్ నియోజకవర్గ కన్వీనర్ గోవర్ధన్, నగర నేతలు దిజ్వర్సింగ్, భాజపా గోల్కొండ జిల్లా జాయింట్ కన్వీనర్ బి. శివకుమార్యాదవ్, సీనియర్ నేతలు జి.శివ రత్నం, ఎమ్.బాలకృష్ణ, కట్ట నర్సింగారావు, జియాగూడ అధ్యక్షుడు జె.లక్ష్మీనారాయణ, పార్లమెంటు కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, ఓబీసీ గోల్కొండ




జిల్లా అధ్యక్షుడు ఉదయ్ కుమార్, కార్వాన్ అధ్యక్షుడు దొర్తుల శ్రీనివాస్, గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షుడు సునీల్ యాదవ్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ ను ఓడించండి

- కెసిఆర్ అభివృద్ధి ధ్యేయంగా పాలన కొనసాగించారు
- చేవెళ్ల ప్రాంత అభివృద్ధిని ఆకాంక్షించే కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించండి
- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్

**చేవెళ్ల మే 11(ప్రజా జ్యోతి):**

బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని చేవెళ్ల మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. చేవెళ్ల మండలంలో వివిధ గ్రామాలలో ఎంపీ అభ్యర్థి కాసాని గెలుపు కోసం కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్నప్పటికీ ప్రజలను మాయ మాటలతో మభ్యపెడుతున్నారే తప్ప హామీల అమలుపై చిత్తశుద్ధి లేదన్నారు. గత పది సంవత్సరాలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అద్భుత పాలన సాగిందన్నారు. వ్యవసాయానికి 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. నేడు కరెంటు కొరతలతో రైతులు నానా ఇబ్బందులు



పడుతున్నారని రైతు పండించిన పంటకు రూ.500 బోనస్ ఇస్తానని ఇంతవరకు ఇవ్వలేదని ఎప్పుడు ఇస్తారో రైతులకు స్పష్టమైన హామీ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2 లక్షల రుణమాఫీ, 15 వేల రైతుబంధు కల్యాణ లక్ష్మితోపాటు తులం బంగారం ఈ పథకాల న్నీ ఎప్పుడు అమలుచేస్తారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేస్తే ఫలితం ఉండదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించాలన్నారు. ఈ ఎన్నికల్లో ఓటుతోనే తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించే బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు విలువైన ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**యాచారం, మే 10 (ప్రజా జ్యోతి):** మల్కీజ్ గూడాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చివరి రోజు ప్రచారంలో భాగంగా భువనగిరి పార్లమెంటు



కాంగ్రెస్ అభ్యర్థి ఛామల కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ నాయకులూ కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఇంటింటా క్రమం తప్పకుండా ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామీణ ఉపాధి హామీ కూలీలను కలసి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వచ్చే ఐదేళ్లలో అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. పేద ప్రజలకు కనీసము 100 రోజుల పనిదినాల కల్పించాలని గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఆగష్టు 2005లో తీసుకువచ్చిందే నాటి యూపీఏ ప్రభుత్వమని వివరించారు. పేద ప్రజల, రైతుల కష్టాలు తీర్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని , కేంద్రములో రాబోయేది ఇండియా కూటమి అని రాహుల్ గాంధీ ప్రధాని అయితే ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని హితవు పలికారు. ఈనెల 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఛామల కిరణ్ కుమార్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారితో గెలిపించాలని ప్రజలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లేష్, నాయకులు చీర శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి జంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి వి. అజయ్, యూత్ అధ్యక్షుడు బోడ ప్రశాంత్ నాయకులూ వి .యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్- బిజెపి మాయమాటలకు నమ్మి మోసపోవద్దు

## – టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



**రెంజల్ ప్రజా జ్యోతి మే 11 :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ – బిజెపి చెప్పే మాయమాటల, తప్పుడు గ్యారెంటీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని నిజామాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి బాజీరెడ్డి గోవర్ధన్ అన్నారు. శనివారం రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో రెండు ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తు, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని ఆయన అన్నారు. బిజెపి కాంగ్రెస్ నిజామాబాద్ పార్లమెంట్లు ఎన్నికల్లో ఒకే తాటిపై ఉ ఒడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఓట్లను వేయించుకోవాలని చూస్తున్నారని, ఆ రెండు పార్టీల మాటలను నమ్మి ఓటర్లు మోసపోకుండా ఉండి, బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. రాష్ట్రంలో సెక్యులర్ పార్టీ అంటే కేవలం టిఆర్ఎస్ పార్టీ, అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుదేనని అన్నారు. పార్లమెంట్ పరిధిలోని ప్రతి ఒక్క హిందూ, ముస్లిం, క్రైస్తవ ఓటర్ మహాశయులు ఆ రెండు పార్టీల యొక్క వైఖరిని గమనించాలని అన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూమారెడ్డి, జడ్పీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు, మాజీ సర్పంచ్ లు ఎకర్ పాషా, రాజు, నాయకులు వీజీ గౌడ్, గంగారెడ్డి, కదిరి పటేల్, రఫిక్, రాఘవేందర్, గోపాల్ రెడ్డి, ఎంపీటీసీలు అసద్ బేగ్, హైమద్, రాజు, మాజీ ఉపసర్పంచ్ ఫిరోజ్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**రెంజల్ ప్రజా జ్యోతి మే 11 :** నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలంటూ రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలలో శనివారం గడపగడపకు కాంగ్రెస్ నాయకులు ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థిని జీవన్ రెడ్డిని వారి మెజార్టీతో గెలిపించాలని హస్తం గుర్తుకే ఓటు వేయాలంటూ ఓటర్లకు తెలిపారు. అంబేద్కర్ నగర్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ మాజీ జెడ్పిటిసి నాగ భూషణ్ రెడ్డి, బాగేపల్లి లో కిషన్ సెల్ మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్, సాతాపూర్ లో బీసీ సెల్ అధ్యక్షులు లచ్చువార్ నితిన్, దూపల్లి లో సిహెచ్ రాములు, నీలా లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగా కృష్ణ, కందకుర్తిలో గయాసుద్దీన్, దండి గుట్టలో ధనుంజయ్, ఆ కార్యక్రమాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గడప, గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం



**మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 11** పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మాక్లూర్ మండలంలోని వల్లాభాపుర్,చిక్లీ గ్రామలలో శనివారం కాంగ్రెస్ నాయకులు నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టీ.జీవన్ రెడ్డి కు మద్దతుగా జోరుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వారికి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ ఎన్నికల్లో చేతు గుర్తుకు ఓటు వేసి నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ విండో చైర్మెన్ దయాకర్ రావు,బామని మోహన్,శిలరి సుధాకర్, రాజేశ్వర్ రావు, గంగాధర్, మాజీ ఎంపీటీసీ బోజన్న అశోక్, కాశీరాం, ర్యాపని చిన్న గంగన్న, బుచ్చన్న, ప్రభాకర్, పెండ్యాల అరుణ్, కంఠం రమేష్, షేక్ షబ్బీర్, నరేందర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బిఆర్ఎస్ పార్టీ ప్రచారం

**మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 11** పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మాక్లూర్ మండలంలోని చిక్లీ గ్రామంలో శనివారం బిఆర్ఎస్ నాయకులు నిజామాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్ కు మద్దతుగా జోరుగా ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం పనుల వద్దకు వెళ్లి బిఆర్ఎస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వారికి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ ఎన్నికల్లో కార్ గుర్తుకు ఓటు వేసి నిజామాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్ కు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కారం నవీన్, కొంపల్లి సాయి కుమార్ గౌడ్,దిమేరి శ్రీకాంత్,షేర్ ఖాన్,పంగెర రాజన్న,పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి మత రాజ్య స్థాపనను అడ్డుకుందాం

# లౌకిక ప్రజాస్వామిక విలువలను కాపాడుకుందాం

## – సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ పిలుపు



**సిరికొండ, మే 11 (ప్రజా జ్యోతి)** లౌకిక, ప్రజాస్వామిక విలువలను తుంగలో తొక్కి మత రాజ్య స్థాపనకు ప్రయత్నిస్తున్న మతోన్మాద ఫాసిస్టు బీజేపీ ని ఓడించి,మత రాజ్య స్థాపనను అడ్డుకుందాం అని సీపీఐ ( ఎం.ఎల్. ) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా శనివారం సిరికొండ మండల కేంద్రంలో జరిగిన ఎన్డీఏ కూటమికీ వ్యతిరేకంగా ఇండియా కూటమికీ మద్దత్తుగా "షాప్ టు షాప్" కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....బీజీపీ పదేళ్ల పాలనలో కార్పొరేట్ వర్గాలకు దేశవనరులను కట్టబెట్టారని అన్నారు. నిరుద్యోగం గురించి పట్టించుకోలేదన్నారు. రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తూ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ ప్రతిపక్ష,ప్రాంతీయ పార్టీలను విచ్చినం చేసి ఏక పార్టీ పాలనకు, అధ్యక్ష తరహా పాలనకు బాటలువేస్తున్నదని దుయ్యబట్టారు. రిజర్వేషన్లు, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడానికి ఇండియా కూటమిని బలపరచాలని కోరారు. సిపిఐఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి ఆర్. రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టాగా డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, జి. సాయిరెడ్డి, మండల నాయకులు ఎమ్. లింబాద్రి, బి. కిషోర్,ఎండి అనిస్, ఎస్. కిషోర్, గ్యామ. గంగారాం, జె.బాల్ రెడ్డి, ఎండి. అనిస్, ఎన్. మనోజ్, ఎల్. నరేష్, ఎస్. గంగమల్లు, ఆటో. రవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి వినయ్ కుమార్ రెడ్డి



**మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 11** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టితో గెలిపించాలని ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాక్లూర్ మండలంలోని ముల్లంగి, బొంకన్ పల్లి, గొట్టుముక్కల, గంగారమంద, రాంపూర్, దార్మోర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వినయ్ రెడ్డీ మాట్లాడుతూ 45 సంవత్సరలుగా ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యల గురించి పోరాడుతూ ఎంతో అవగాహన కలిగిన వ్యక్తి జీవన్ రెడ్డి అని,ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగ జీవన్ రెడ్డి నిలుస్తారని ఆయన గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ప్రస్తుతం ఎంపిగా ఉన్న ధర్మపురి అరవింద్ సొంత పార్టీ కార్యకర్తలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరిచిందని, ఇలాంటి ప్రభుత్వాలకు పార్లమెంట్ ఎన్నికల్లో స్వస్తి పలకాలని కోరారు. అలాగే రైతులకు ఆగస్టు నెలలో ఏకకాలంలో 2 లక్షల ఋణ మాఫీ చేస్తుందని చెప్పారు. అలాగే కాంగ్రెస్ పార్టీ గెలిచిన 100 రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,వ రాజీ జడ్పీటీసీ గోపాల్ నగేష్, దయాకర్ రావు, విండో చైర్మెన్ బూరోల్ల అశోక్, రాజన్న, ప్రమోద్ రావు, సంపత్, రాము, ప్రవీణ్, మాజీ సర్పంచ్ ప్రవీణ్, భారత్, విఠల్, సంజీవ్, మోహన్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పలువురు బిజెపిలో చేరిక



**సిరికొండ, మే 11 (ప్రజా జ్యోతి)** మండలంలోని చిన్న వాల్గోట్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు నిజామాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు దినేష్ కులచారి సమక్షంలో బిజెపిలో చేరారు. ముందుగా వారికి భారతీయ జనతా పార్టీ కండువా కప్పి దినేష్ కులచారి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... చిన్న వాల్గోట్ మాజీ ఉపసర్పంచ్ అవుసుల బాబు ప్రసాద్ గత 20 సంవత్సరాలుగా రాజకీయంలో పలు క్రియాశీలక పాత్రలు పోషించారని అదేవిధంగా నరసింహారెడ్డి రొండ్ల గత 40 సంవత్సరాలుగా ఏ రాజకీయ పార్టీలో వెళ్లకుండా ఉన్నారని, ప్రస్తుతం మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితుడి బిజెపిలో చేరినట్లు తెలిపారు. ఎన్నికలలో రూరల్ ఎంపీ అభ్యర్థిగా ధర్మపురి అరవింద్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని వారన్నారు కార్యక్రమంలో బాడాల ప్రవీణ్, రొండ్ల భూమారెడ్డి, బాడాల రాజు, బాడాల ప్రేమ్ కుమార్, ప్యాట్ల నవీన్, రంజిత్ రెడ్డి, తన్వేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నా సిపిఎం పార్టీ నాయకులు



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** సిద్దిపేట పట్టణం లోని 19 వార్డు అంబేద్కర్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు . ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర కో ఆర్డినెటర్ దాసరి రాజు, సిపిఎం 19వ వార్డు కార్యదర్శి కొండం సంజీవ్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ అన్యాయానికి పాల్పడుతుంది అని , నల్ల చట్టాలు తీసుకొచ్చి రైతులను ఇబ్బంది పెట్టింది. అగ్నిపత్ స్కీం తీసుకొచ్చి ఆర్మీ జవాన్లను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. అన్నారు అదేవిధంగా కార్మిక కోడ్ లను రద్దు చేస్తూ కార్మికులకు వ్యతిరేకంగా 29 లేబర్ కోడ్లను తీసుకొచ్చింది కోట్ల కార్మికులను తీవ్రంగా అన్యాయనికి గురి చేస్తుందన్నార్ను . ఈ కార్యక్రమంలో మెసేజ్ రాష్ట్ర కార్యదర్శి కొడంలవారి సతీష్ , ఎన్ ఎస్ యూ ఐ నియోజకవర్గ అధ్యక్షుడు బడికోల్ రాకేష్ యాదవ్, చిన్నకోడూర్ మండల కాంగ్రెస్ నాయకులు పిట్ల అర్జున్, నాయకులు మొగిలి రాకేష్, వరుణ్,సాజిద్,ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ మెట్టు వరలక్ష్మి స్వామి



**తొగుట మే 11 (ప్రజా జ్యోతి):**ఎన్నిక ల ముందు బిరెఎస్ పార్టీ కి బిగ్ షాక్ లు తగులుతున్నాయి పెద్ద మాసన్ పల్లి మాజీ సర్పంచ్ మెట్టు వర లక్ష్మి స్వామి ముదిరాజ్ కి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కాండవ్వ కప్పి పార్టీ లో కి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధరి లత నరేందర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్ )మాజీ సర్పంచ్ సిలివేరి రామ్ రెడ్డి నాగరాజ్ తో పాటుతదితరులు పాల్లోన్నారు.

## కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు

### – టీపీసీసీ ప్రచార చైర్మన్, మధుయాష్కి గౌడ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచార చివరి రోజు కావడంతో శనివారం ఉదయం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ ఆధ్వర్యంలో కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే పేదవాడికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలని అన్నారు ఈ కార్యక్రమములో ఎల్బీనగర్ నియొజకవర్గ ముఖ్య నేతలు, డివిజన్ల ఎన్నికల ఇన్చార్జిలు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ల అడ్వైజరీ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ చైర్మన్లు , డైరెక్టర్లు , మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మహిళా, సేవాదళ్, యువజన, విద్యార్థి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ తదితర విభాగాల ముఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# బూత్ కమిటీల సమావేశం





**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎల్.బి.నగర్ శాసనసభ్యులు.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఏం.ఈ.రెడ్డి గార్డెన్స్ నందు మాన్సూరాబాద్,హయత్ నగర్,వనస్థలిపురం, బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ల వారిగా బూత్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బూత్ సభ్యులు ఉదయం నుంచి పోలింగ్ అయ్యే వరకు పోలింగ్ బూత్ వద్ద తప్పకుండా ఉండాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుగ్గరపు దాయనంద్,మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి,సామ తిరుమల రెడ్డి,జిట్టా రాజశేఖర్ రెడ్డి,డివిజన్ల అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,శ్రీధర్ గౌడ్,చింతల రవి కుమార్,కటికరెడ్డి అరవింద్ రెడ్డి,మల్లీశ్వరి,అంజలి గౌడ్,టంగుటూరి నాగరాజు,జగదీష్ యాదవ్,జక్కిడి రఘువీర్ రెడ్డి,రాంకోటి,మల్లేష్,మధుగౌడ్ మరియు డివిజన్లకు సంబంధించిన సీనియర్ నాయకులు,బూత్ సభ్యులు హాజరయ్యారు.

# బిఆర్ఎస్ ర్యాలీ





**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** పార్లమెంటు ఎన్నికల్లో బాగంగా ఈ రోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంటు భారస పార్టీ అభ్యర్థి రాగిడి లక్మారెడ్డి మద్దతుగా కొత్తపేట డివిజన్ పరిధిలోని జైన్ మందిర్ నుంచి మోహన్ నగర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకులను ఎన్నుకోవాలి అని కోరారు. కావున కారు గుర్తుకు ఓటు వేసి మరింత అభివృద్ధికి పునాదులు వేయాలని కోరారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన తరువాత ప్రజా సమస్యలు గాలికి వదిలేయడం జరిగింది అని అన్నారు. ప్రజలు ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారు అని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్,మహేష్ రెడ్డి,విజయ గౌడ్,ఉదయ్ గౌడ్,రూప,మరియు పలువురు సీనియర్ నాయకులు,ఉద్యమకారులు,మహిళలు,కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## సెక్యులర్ భావాల కలవారికే ఓటు వేయండి

### – బిషప్ దాసన్న




**ఖైరతాబాద్: మే 11(ప్రజా జ్యోతి)** సెక్యులర్ భావాలతో పనిచేసే పార్టీకే ఓటు వేయాలని ఇంటర్నేషనల్ దాసన్న పౌండేషన్ అధ్యక్షుడు బిషప్ దాసన్న ప్రజలకు సూచించారు. వాలంటరీ అవేర్నెస్ క్యాంప్లో భాగంగా శనివారం ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భవష్యత్ బాగు చేసేవారికే ఓటు వేయాలి తప్ప, చెడ గొట్టే వారికి ఓటు వేయొద్దన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లంతా దేశంలో జరుగుతన్న పరిణామాలను జాగ్రత్తగా గమనించాలన్నారు. ఇప్పుడు దేసిన ఓటుతో భావితరాల తలరాతలు మారిపోతాయన్నారు. ఇళ్లనుంచి అందరూ కదిలి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్, బిషప్ దయానంద్,కె.ఎస్.ప్రకాశరావు, న్యాయవాది ప్రకాష్ తదితరులు మాట్లాడారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గౌతంనగర్‌లో భారీ ర్యాలీ

### – ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిరి లక్ష్మారెడ్డి

**మల్కాజిగిరి, మే 11, (ప్రజాజ్యోతి):** ఎన్నికల ప్రచారం చివరి రోజు కావ డంతో శనివారం గౌతంన గర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ పెద్ద ర్యాలీ నిర్వహించా రు. ఈ ర్యాలీలో మల్కా జిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిరి లక్ష్మారెడ్డిలు పాల్గొన్నారు. బిహారి బస్తి, ఇందిరా నెహ్రూనగర్, జయగిరి లక్ష్మీ నరసింహస్వామి నగర్, జ్యోతినగర్, మిర్జా లగూడ, మల్కాజిగిరి చౌరస్తా వరకు ఈ ర్యాలీ కొనసాగింది. వేలాది మందితో ర్యాలీ నిర్వహి స్తున్న సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలు, బీఆర్ ఎస్ శ్రేణులకు ఘన స్వాగ తం పలికారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడు తూ..ఈ నెల 13వ తేదీన జరగబోయే మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం ఎన్నికలలో 'కారు' గుర్తుకు ఓటు వేసి, బీఆర్ ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. జై తెలంగాణ, కారు గుర్తుకే మన ఓటు అంటూ కార్య కర్తలు ఉత్సాహంగా నినా దాలు చేశారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన , కార్యకర్తల ఉత్సాహం చూస్తే మల్కాజిగిరిలో బీఆర్ఎస్ విజయం ఖాయమైనట్లేనని ఎమ్మెల్యే అన్నారు.



# మల్కాజిగిరిలో బీజేపీ గెలుపు ఖాయం

## – కార్పొరే టర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్



**మౌలాలి, మే11, (ప్రజా జ్యోతి):** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గంలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు ఖాయమని మౌలాలి డివిజన్ కార్పొ రేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఈటల రాజేందర్ కు మద్దతుగా శనివారం ఆమె డివిజన్ పరిధిలోని ఎంజె కాలనీ, శ్రామికనగర్, నెహ్రూనగర్, ఆండాల్ నగర్, వెంకటేశ్వర కాలనీ, బృందావన్ కాలనీ, ఎస్పీనగర్ లలో ఇంటింటి ప్రచారం చేశా రు. ఈ సందర్భంగా ఓటరు స్లిప్పులను అందచేసి ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..దేశం భద్రంగా ఉండాలంటే ఢిల్లీ లో మోడీ ఉండాలని, మల్కాజిగిరి అభివృద్ధి చెందాలంటే ఈటెల రాజేందర్ గెలవాలన్నారు. సోమవారం జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి,బీజేపీని గెలిపిం చాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికల ఫలితాలే మల్కాజిగిరిలో కూడా రిపిట్ అవుతుందన్నారు. ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా, ప్రజలు మాత్రం ప్రజాస్వామ్యానికే పట్టం కట్టడం ఖాయమ న్నారు. ఇది గత ఉపఎన్నికల్లోనూ చూసామని, ఇప్పుడు మల్కాజిగిరిలో కూడా చూడబోతున్నామని తెలిపారు. ప్రజల్ని ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా, వారు మాత్రం 'ఈటల రాజేందర్' ను గెలిపిస్తా రని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## బీజేపీ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరధం
## ఈటల రాజేందర్ గెలుపు ఖాయం: కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



**మౌలాలి, మే 11, (ప్రజా జ్యోతి):** మల్కాజిగిరిలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు ఖాయ మని, తాము నిర్వహిం చిన ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టా రని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం ఉదయం కార్పొరేటర్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని అతి పెద్ద స్లమ్ ఏరియా వినా యక్ నగర్ 1,2,3,4 బ్లాక్ లలో పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..మల్కాజిగిరి అభివృద్ధిని ఆకాంక్షించే వారంతా తప్పని సరిగా 'కమలం పువ్వు గుర్తు' పై ఓటు వేసి, బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించా లని ఆమె ఓటర్లను అభ్య ర్థించారు. అందరికీ అందు బాటులో ఉంటూ,ప్రజల సమస్యలను తన సమ స్యలుగా భావించి, వాటి పరిష్కారానికి రాజీ లేని పోరాటం చేసే నాయకు డు ఈటల రాజేందర్ అని చెప్పారు. మల్కాజిగిరి ప్రజలు ఆయనకు ఈ ఒక్క సారి అవకాశం ఇచ్చి ఎంపీ గా గెలిపిస్తే, పిలిస్తే పలికే అన్నగా అందరికీ అందుబాటులో ఉంటార న్నారు. మల్కాజిగిరి పార్ల మెంట్ నియోజకవర్గం లోని ఏడు నియోజక వర్గాలను మరింత అధ్బు తంగా అభివృద్ధి చేసి చూపిస్తారని తెలిపారు. ప్రజలు బీజేపీని ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి ఈట లను గెలిపించాలని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమం లో డివిజన్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## 'ఈటల' గెలుపు కోసం...'మేకల' ప్రచారం



**మౌలాలి, మే 11, (ప్రజాజ్యోతి):** బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ ను గెలిపించాలని కోరు తూ శుక్రవారం సాయం త్రం సీనియర్ నేత మేకలమోహన్ యాదవ్ ఆధ్వర్యంలో మౌలాలి డివిజన్ పరిధిలోని సాయినాథాపురం సంతలో శుక్రవారం బీజేపీ నేతలు ఎన్నికల ప్రచారం చేశారు. అలాగే శనివారం ఉదయం హనుమాన్ నగర్, ఆర్టీసీ కాలనీ,నానా హిల్స్ తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ మంత్రి గా పరిపాలన అనుభవం ఉన్న నాయకుడు ఈటల రాజేందర్ అన్నారు. మరోసారి నరేంద్ర మోదీ ప్రధాని కావాలంటే , మల్కాజిగిరి లో బీజేపీ ని గెలిపించాలన్నారు. ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తు( సీరియల్ నెంబర్ 2) పై ఓటేసి బీజేపీ అభ్యర్థి రాజేందర్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దోజు పాండురంగాచారి,మేకల దీప్తి, సురేష్ ముదిరాజ్, మధు ముదిరాజ్, రాజు, మహేష్ యాదవ్, హేమ లత, అర్చన, ప్రవళిక, ధనరాజ్ యాదవ్, వేణు, గణేష్ యాదవ్, హర్షిత్, నిఖిల్ యాదవ్, సత్యనా రాయణ గౌడ్ తదితరు లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను గెలిపించాలని కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ప్రచారం



**మల్కాజిగిరి, మే11, (ప్రజాజ్యోతి):** ఎన్నికల ప్రచారం చివరి రోజు శనివారం ఉదయం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివి జన్ పరిధిలోని సత్తిరెడ్డి నగర్, సత్య రాఘవేంద్ర కాలనీలలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశా ల మేరకు ఆయన ఇంటింటికి వెళ్ళి, చేతి గుర్తుకు ఓటు వేసి పార్ల మెంట్ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో బి సి సంఘం అధ్యక్షురాలు ప్రసన్న, మాధవి, మహే శ్వరి, డివిజన్ అధ్యక్షుడు ఉమేష్ సింగ్,నాయకులు సత్యమూర్తి,బికెశ్రీనివాస్, బాబు, సత్యనారాయణ, సత్యనారాయణ, గద్వాల్ జ్యోతి,పద్మా, జలంధర్ రెడ్డి, వెంకు, బ్రమ్మచారి, శివ బ్రమ్మయ్య, కుమార్, కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**శివ్వంపేట ప్రజాజ్యోతి** కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు,శివంపేట మండలం రత్నాపూర గ్రామం బిఆర్ఎస్ నాయకులు శనివారం పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న విద్య కమిటీ చైర్మన్ బొగ్గుల మధు,వీరస్వామి గౌడ్,లక్ష్మ గౌడ్,సాకలి గోపాల్,వినయ్ గౌడ్,తో పాటు భారీ సంఖ్యలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు,ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బొగ్గుల రాజు,బొగ్గుల నరేష్, ఉన్నారు,

## దేవులపల్లి గ్రామంలో
## జోరుగా బిఆర్ఎస్ పార్టీ ఇంటింట ప్రచారం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 11** కౌడిపల్లి మండల పరిధిలోని దేవులపల్లి గ్రామంలో లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మెదక్ బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాం రెడ్డి కి మద్దతుగా దేవులపల్లి గ్రామం, తండాలో ఇంటింటికి మండల పార్టీ అధ్యక్షులు రామ గౌడ్ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ శివరాజ్ వివిఎస్ఎల్ఆర్ ఉప సర్పంచ్ యువసేన మండల అధ్యక్షుడు మహబూబ్ గ్రామ నాయకులు సత్తయ్య క్యాడం రాజు అజ్జు యాదల్ అమర్ సింగ్ టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధపు హామీలతో
## అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది



**చేర్యాల ప్రజాజ్యోతి :**సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కోసం జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కడవెరుగు గ్రామంలో ఎంపిటిసి గదరాజు యాదగిరి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కర్ణాకర్ మాట్లాడుతు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు సరైన సమాధానం చెప్పాలని గ్రామస్తులను కోరారు. హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మన ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని , కారు గుర్తు మీద ఓటు వేయాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిద్దులు, బీ ఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు, యువజన నాయకుడు కనకయ్య ఐలయ్య, నర్సింహులు, నౌషద్, అశ్వరద్ద్ బాబా ,ఇప్పల ఆనందం,కొమ్ముల యాదగిరి,పాల్గొన్నారు .

## బిజెపి అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలి

– ఎమ్మార్పీఎస్ మెదక్ పార్లమెంట్ ఇంచార్జి లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** సిద్దిపేట జిల్లా కేంద్రం లో శనివారం ఎమ్మార్పీఎస్ మెదక్ పార్లమెంట్ ఇంచార్జి లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ . ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణకు ప్రధాని మోదీ సానుకులంగా స్పందించి, వర్గీకరణకు కృషి చేస్తున్నారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న బీజేపీ పార్టీకి మాదిగలు మద్దత్తుగా నిలుస్తున్నామన్నారు. మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుకు సంపూర్ణ మద్దత్తు తెలుపుతున్నామని అన్నారు , ఈ కార్యక్రమంలో మల్లిగారి యాదగిరి మాదిగ, ముంద్రాతి కృష్ణ మాదిగ, సాం్రమాట్ ప్రకాష్ మాదిగ, మైస రాములు మాదిగ, సుంచు రమేష్, ముఖ పల్లి రాజు మాదిగ, పవన్ కళ్యాణ్ మాదిగ, కొలిమి మల్లేశం మాదిగ, ప్రశాంత్ మాదిగ,.పాల్గొన్నారు. రాజు మాదిగ, రమేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేసినవారికి వండర్లాలో 20 శాతం తగ్గింపు




**హైదరాబాద్, మే 11 (ప్రజా జ్యోతి) :** ఓటింగ్ ఆవశ్యకత పట్ల అవగాహన కల్పించటంలో భాగంగా భారత దేశంలోని అతిపెద్ద అమ్యూజ్‌మెంట్ పార్కు అయిన వండర్లా హాలిడేస్ లిమిటెడ్, తాము ఓటు వేసినట్లుగా ఎన్నికల అధికారులు వేసే సిరా గుర్తును చూపించే కస్టమర్‌లకు తమ హైదరాబాద్ పార్క్‌కి టిక్కెట్‌లపై 20 శాతం తగ్గింపును అందిస్తామని వండర్లా హాలిడేస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అరుణ్ చిట్టిలపిల్లి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ వండర్లా హైదరాబాద్ పార్క్‌లో మే 13, 14, 15 తేదీల్లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బుకింగ్‌లకు ఈ ఆఫర్ వర్తిస్తుందన్నారు. ఆఫర్‌ను పొందేందుకు, పార్క్ ప్రవేశ ద్వారం వద్ద సిరా వేసిన వేలును చూపవలసి ఉంటుందన్నారు. బాధ్యతగల పౌరులుగా ఓటు వేయడం మన కర్తవ్యం అన్నారు. ఓటు వేయమని వ్యక్తులను ప్రోత్సహించడంలో ఈ కార్యక్రమం తాము వేసిన అతి చిన్న అడుగు అన్నారు.

## కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాలి

– కరీంనగర్‌లో వినోదన్న గెలుపు ఖాయం

– బెజ్జంకి జడ్పీటీసీ కనగండ్ల కవిత తిరుపతి

– దాచారంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



**సిద్దిపేట (బెజ్జంకి) ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్, బీజేపీ లకు పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని బెజ్జంకి జడ్పీటీసీ కనగండ్ల కవిత తిరుపతి అన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ కు మద్దతుగా శనివారం బెజ్జంకి మండలం దాచారం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన ఐదేండ్లలో బీజేపీ ఎంపీ సంజయ్ కరీంనగర్ కు నిధులు తేవడం లో విఫలమయ్యారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసగించిందన్నారు. కాంగ్రెస్ రాగానే మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కారన్నారు. బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల, తిమ్మాయపల్లి, నరసింహులపల్లి, పోతారం శివారు ప్రాంతాల్లో ఇథానాల్ పరిశ్రమను అడ్డుకుంటామన్నారు. సోమవారం ప్రజలందరూ మూడోవ నెంబరు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఏనుగుల ఐలయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దీటి రాజు, గుజ్జుల రామారావు, అమరగొండ రాజు, ఘనపురం తిరుపతి, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమాన్ని కోరేది కాంగ్రెస్ ప్రభుత్వం

– ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

– కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కరోళ్ళ సురేందర్

– పాలమూరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



**కొత్తూరు మే11 (ప్రజాజ్యోతి)** పేదల సంక్షేమాన్ని కోరేది కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కరోళ్ళ సురేందర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రజా జ్యోతి రిపోర్టర్ తో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని,ఎస్సీలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టనున్నారని ఆయన అన్నారు.ప్రజల ఆశీర్వాదం ఈ సారి కాంగ్రెస్ పార్టీకి బలంగా ఉందని షాద్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ,ఇల్లు లేని పేదవాడికి ఐదు లక్షల సహాయంతో ఇందిరమ్మ ఇల్లు వంటి సంక్షేమ పథకాలు అందించడం కోసం ప్రాణాలికలు సిద్ధం చేస్తున్నారని అని ఆయన అన్నారు. పేదల సంక్షేమం కోసం ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆరెస్ పార్టీ అనూప్ మార్వాడి

– ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో చేరిక



**షాద్ నగర్, మే 11(ప్రజాజ్యోతి):** షాద్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, గత బిఆరెస్ పార్టీలో మోసం అరాచకం, అన్యాయం, దోపిడీలు, కబ్జాలు తప్ప ఏమి లేవు అని అలాంటి చెత్త పార్టీలో ఉండి వెస్ట్ అని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రేవంతన్న కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉంది అనూప్ మార్వాడీ అన్నారు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘుమారెడ్డి, అగ్గనూర్ నందు, డాకం మనీష్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో సాధ్యం

– కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు

– శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్



**కూకట్‌పల్లి, మే 11 (ప్రజా జ్యోతి) :** అల్విన్ కాలనీ డివిజన్ జై శంకర్ కాలనీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాయకులు పవన్, శ్రీను కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు నల్ల సంజీవ రెడ్డి, బి.కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతో సాధ్యం అవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, సంక్షేమ ఫలాలు పేదలకు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఈ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి

– వంశి చందర్ రెడ్డిని భారీ మెజార్టితో గెలిపిస్తాం

– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి



**కొత్తూరు మే 11 (ప్రజా జ్యోతి)** దేశంలో అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికల్లో వంశి చందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఆయన గెలుపు కోసం శక్తివంచన లేకుండా పని చేస్తామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల కంటే ఎక్కువ మెజారిటీ అందిస్తామన్నారు. వంశి చందర్ రెడ్డి సేవా గుణం కలిగిన వ్యక్తి అని నిత్యం ప్రజలతో ఉంటూ పిలిస్తే పలికే మచ్చలేని నేత అన్నారు. వ్యాపార రంగాన్ని వదిలి ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చాడన్నారు. అనతి కాలంలోనే అందరికి ఆత్మీయుడై ప్రజలకు దగ్గరయ్యాడన్నారు.

## మల్కాజ్ గిరి సీటును ప్రజలందరి అభిమానంతో తిరిగి నిలబెట్టుకుంటాం

- నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్

- రాహుల్ గాంధీని ప్రధానిని చేద్దాం.. సునీతమ్మను గెలిపిద్దాం.. రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా సత్యం శ్రీరంగం



**కూకట్‌పల్లి, మే 11 (ప్రజా జ్యోతి) :** పార్లమెంటు ఎన్నికల చివరి రోజు ప్రచారంలో భాగంగా మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి డివిజన్ లోని వసంత నగర్, ఎన్ఆర్ఎస్ఏ కాలనీ, సిబిసిఐడి కాలనీలలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం రోడ్ షో నిర్వహించారు. అనంతరం బాలానగర్ డివిజన్ లో పాదయాత్ర నిర్వహించి, బాలాజీ నగర్ డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గెలిచిన మల్కాజ్ గిరి సీటును ప్రజలందరి అభిమానంతో తిరిగి నిలబెట్టుకుంటాం అన్నారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సోమవారం జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధిక సీట్లు గెలిచి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. రాబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి సునీతమ్మను భారీ మెజారిటితో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్ప రెడ్డి, మాజీ టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడిగా రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించండి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్‌పల్లి, మే 11 (ప్రజా జ్యోతి) :** మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్లలో స్థానిక కార్పొరేటర్లు నిర్వహించిన చివరిరోజు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో తనను 70 వేలకు పైగా మెజారిటీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం తో పాటు కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు బి ఆర్ ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తానని, అయితే ఎమ్మెల్యే నిధులతో పాటు ఎంపీ నిధులు కూడా తోడైతే సమస్యల పరిష్కారం చాలా సులభతరం అవుతుందని తెలిపారు. ఎంపీ నిధులు రావాలంటే ఎంపీ గా బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 13న ఉదయం వేళలో అందరూ పోలింగ్ బూత్ కు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనీ కోరారు. కార్పొరేటర్ తో పాటు ఎమ్మెల్యే, ఎంపీ లు ఒకే పార్టీకి చెందినవారు ఐతే స్థానిక సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుంది అని ఎమ్మెల్యే ప్రజలకు తెలిపారు.

### షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రేగడిదోస్వాడ గ్రామానికి గడిల శేఖర్,

## 8వ మాజీ వార్డు సభ్యులు అల్లాడ మహేందర్



**షాబాద్ ప్రజా జ్యోతి (11.05.2024)....**షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రేగడిదోస్వాడ గ్రామానికి చెందిన 7వ వార్డు సభ్యులు గడిల శేఖర్ మరియు 8వ మాజీ వార్డు సభ్యులు అల్లాడ మహేందర్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్గంటి మధుసూదన్ రెడ్డి , టీపీసీసీ కార్యదర్శులు సురేందర్ రెడ్డి,రామ్ రెడ్డిమరియు షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రేగడిదోస్వాడ గ్రామానికి చెందిన 7వ వార్డు సభ్యులు గడిల శేఖర్ గారు మరియు 8వ మాజీ వార్డు సభ్యులు అల్లాడ మహేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీటీసీ చెన్నయ్యగ ,అశోక్ గారు మరియు నాయకులు బేగరి శేఖర్ గ,సత్యం , వెంకట్ రెడ్డి , మల్లేష్ ,వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## బాధ్యతా యుతంగా ఓటింగ్ లో పాల్గొనాలి

- ట్రస్మా ప్రధాన కార్యదర్శి ఎస్.ఎన్.రెడ్డి పిలుపు

**హైదరాబాద్, మే 11 (ప్రజా జ్యోతి) :** దేశ భవిష్యత్తు ను నిర్మించే పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క ఓటర్ బాధ్యతా యుతంగా ఓటింగ్ లో పాల్గొనాలని ట్రస్మా ట్రస్మా ప్రధాన కార్యదర్శిలు ఎస్ఎన్.రెడ్డి, ఎన్.రమేష్ రావు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు విద్యా సంస్థల సంఘం(ట్రస్మా) ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యాసంస్థలు యజమానులతో కలసి వారు మాట్లాడుతూ అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాలలో మన భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబడడానికి మంచి లక్షణాలను కలిగిన, దేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందించే నాయకుణ్ణి ఎన్నుకోవాలని అన్నారు. ఎన్నికల రోజు ఇచ్చే సెలవు రోజును సాధారణ సెలవు దినంగా భావించకుండా, దేశ నిర్మాణం కోసం కేటాయించిన పవిత్ర మైన రోజుగా పరిగణించి, బాధ్యతాయు-ంతంగా ఓటు వేయాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధి చింతల రామచందర్, సలహాదారు ఎస్.రామ్ రెడ్డి, ప్రధాన సలహాదారు కడారి అనంత రెడ్డి, సలహాదారులు ఎస్.రాంరెడ్డి, కోశాధికారి కె.శ్రీకాంత్ రెడ్డి, స్పోక్స్ పర్సన్ చింతల రాంచందర్ రాష్ట్ర సంఘం, జిల్లా సంఘం, మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి ప్రజల మద్దతు ఈటల రాజేందర్ కే

- వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



**కూకట్ పల్లి, మే 11 (ప్రజా జ్యోతి) :** శనివారం కూకట్ పల్లి డివిజన్ లో మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాలెట్ బాక్స్ లో క్రమ సంఖ్య 2పై కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలో భారతదేశాన్ని ప్రపంచ గురువుగా నిలిపిన మోదీ కి, మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ని గెలిపించి బహుమతిగా ఇద్దామని అన్నారు. ప్రజలంతా ఈటల రాజేందర్ వెంటే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, సూర్యారావు, రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో కొండ గెలుపు ఖాయం

- చేవెళ్ల బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్ రెడ్డి



**చేవెళ్ల మే 11(ప్రజాజ్యోతి):** దేశ ప్రజలు మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని మోడి నాయకత్వమే శ్రీరామరక్ష అని బీజేవైఎం చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చేవెళ్లలో బిజెపి ఎంపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు.శని వారం ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ... దేశానికి మోదీ నాయకత్వం ఉంటేనే దేశం సుభిక్షంగా ఉ ంటుందని చెప్పారు. ప్రధాని మోడీ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్ద పీట వేశారని వివరించారు. చేవెళ్ల ఎంపీగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఏ గ్రామంలో ప్రచారం చేసిన బిజెపికి ప్రజలు మద్దతు తెలుపుతున్నారని బిజెపి గెలుపు నల్లేరు మీద నడికేనని పేర్కొన్నారు. యువత మొ-ంత్తం బిజెపి వైపు ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఎంపీ స్థానాలను బిజెపి కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. ఆరు గ్యారంటీల అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. రైతుల రుణమాఫీ రెండు లక్షల వరకు చేస్తామని అధికారంలోకి వచ్చి ఐదు నెలలు దాటిన నేటికి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రజా సంక్షేమాన్ని మర్చిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు అయితే తిట్లు లేదంటే ఒట్లు చేస్తున్నారని ఆరోపించారు. లేనిపోని అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్నారని మోసపోతే గోసపడతామని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ నాయకులు మతతత్వ విద్వేషాలను రెచ్చగొడుతున్నారని అలాంటి వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి పేరిట అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. మోడీ దేశంలో అనేక విప్లవాత్మకమైన హామీలతో దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. మోడీ చేసిన అభివృద్ధి కొండను గెలిపిస్తాదన్నారు. చేవెళ్ల ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు.

## చంద్రదాన గ్రామంలో పాడి రైతులకు హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో ఆవుల కొనుగోలు రుణాల పంపిణీ



(ప్రజా జ్యోతి మే11/ తలకొండపల్లి) తలకొండపల్లి మండల పరిధి చంద్రధన గ్రామంలో శనివారం హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో పాడిరైతులకి అవగాహన సదస్సు ఆవుల కొనుగోలు రుణాలు పంపిణి చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమానికి మిడ్జిల్ ప్లాంట్ మేనేజర్ స్వామి గౌడ్‌లిహాజరు కావడం జరిగింది చంద్ర ధన గ్రామ హెరిటేజ్ డైరీ లో పాలు పోసే పాడిరైతులకి హెరిటేజ్ ఫిన్లేస్ ద్వారా ఆవుల కొనుగోలు రుణాలు మొత్తం 20 మందికి ఒక్కొక్కరికి 50,000/- చొప్పున మొత్తం లి10,00,000/- లక్షలు పంపిణి చెయ్యడం జరిగింది . లిహెరిటేజ్ డైరీలో పాలు పోసే ప్రతి రైతులకు ఉచిత 2 లక్షల ప్రమాద భీమాలిసౌకర్యం ఉచితంగా కనిపిస్తున్నట్టు, సబ్సిడీ ద్వారా దాన ,క్యాల్షియం , మినరల్స్ ,పాడిపశువుల కు సబ్సిడీ ద్వారా ప్రమాద భీమా,నట్టల మందులు ఉచిత పశువైద్య సేవలు కల్పించడం జరుగుతుందనీ పాడి రైతులు ఈ యొక్క అవకాశాలను సద్వినియోగపరుచుకోగలరని తెలియజేశారు. ఈ కార్యక్రంలో సూపర్వైజర్ కార్తీక్, ఏజెంట్ సుధాకర్ రెడ్డి, కాంత్ రెడ్డి బక్కి సత్తయ్య మట్ట తిరుపతి గౌడ్ కుమార్ రామకృష్ణారెడ్డి గణేష్ మరియు పాడి రైతులుతదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపుకై ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ నేతలు



(ప్రజా జ్యోతి మే11/ తలకొండపల్లి) తలకొండపల్లి మండల పరిధి దేవుని పడకల్ గ్రామంలో నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి గెలుపుకోసం దేవుని పడకల్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలిసి కాంగ్రెస్ పథకాల గురించి వివరించి అలాగే బీజేపీ బిఆర్ఎస్ చేస్తున్న అన్యాయల గురించి వివరించి ఎంపీ అభ్యర్థి మల్లు రవిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని గ్రామ ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం,శతబ్ది టౌన్ షిప్ చైర్మన్ కాసు శ్రీనివాసరెడ్డి,పడకల్ ఎంపీటీసీ జోగు రమేష్,అంబటి బిక్షపతి. తుమ్మలకృష్ణ, అంబటి రమేష్, తుమ్మల మల్లేష్, బొల్లా శేఖర్ 'నవీన్ గౌడ్, అంబటి దుర్గ, రాజమోని నరేష్, కడమోని లింగం.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం

– కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి,మే11(ప్రజాజ్యోతి): చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి డా రంజిత్ రెడ్డి కి మద్దత్తుగా శనివారం ఉదయం కొండాపూర్ డివిజన్ మస్తాన్ నగర్ కాలనీలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ జోరుగా ఇంటి ఇంటి ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం గుర్తు పై ఓటు వేసి డా రంజిత్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక నాయకులతో కలసి ప్రతి ఓటరును కలసి కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను వివరించి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాన్, జంగం గౌడ్, లక్ష్మి నారాయణ,విష్ణు, లక్ష్మణ్ ముదిరాజ్, స్వామి సాగర్,మొహ్మద్ ఖాసీం, సులోమాన్, కేశం కుమార్,శ్రీరామ్ మూర్తి,సయ్యద్ ఉస్మాన్, గొలుసుల నరసింహ,వల్లెపు శ్రీను,శంకర్ నాయక్,శ్రీను చౌదరి,బాబా,ఘోస్, సాదిక్, సంతోష్, భరత్,రంగారెడ్డి, మల్లేష్, కిరణ్ గౌడ్,చాకలి నారాయణ, సత్యనారాయణ, బీర్ల గణేష్, కందడి మాణిక్యాల రావు, సత్యం, బండారి వెంకట్ రెడ్డి, యాదయ్య గౌడ్, టీ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటేసి ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలి

– ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఎన్నికల్లో ఓటు వేయాలి

– చేవెళ్ల నియోజకవర్గంలో 298 పోలింగ్ కేంద్రాలు ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

చేవెళ్ల అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి పి సాయిరాం



చేవెళ్ల మే 11 (ప్రజా జ్యోతి): చేవెళ్ల అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి శ్రీ. సాయిరాం ఎన్నికల ఏర్పాట్ల గురించి మాట్లాడుతూ.... ఎన్నికలు సమర్థవంతంగా, నిష్పాక్షికంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ప్రజలు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకుని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. సార్వత్రిక సాధారణ ఎన్నికల్లో భాగంగా మే 13, సోమవారం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి జరుగనున్న ఎన్నికకు సంబంధించి చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఒకటైన చేవెళ్ల అసెంబ్లీ సెగ్మెంట్ వివరాలు చేవెళ్ళ ఆర్ డిఓ వెల్లడించారు. నామినేషన్ల దాఖలు చివరి తేదీ ఏప్రిల్ 25 నాటికి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 2లక్షల 69 వేల 960 గా వెల్లడిచారు. ఇందులో పురుషులు 1లక్ష 35వేల 429 స్త్రీలు 21లక్ష 34 వేల 526 మంది ఇతరులు 5 మంది ఉన్నారన్నారు. చేవెళ్ల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ఐదు (నవాబ్ పేట్, శంకర్ పల్లి, మొయినాబాద్, చేవెళ్ల, షాబాద్) మండలాల్లో మొత్తం 298 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలానికి ఒకటి చొప్పున మహిళా సిబ్బందిచే నిర్వహించబడే పోలింగ్ స్టేషన్లు మోడల్ పోలింగ్ స్టేషన్లు షాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామంలో దివ్యాంగ పోలింగ్ కేంద్రాన్ని (పిఎస్ నెం. 230 మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ గ్రామంలో యూత్ పోలింగ్ కేంద్రాన్ని (పిఎస్ నెం 145) ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సంఘం నియమాలను అనుసరించి విద్యుత్తు, ర్యాంప్ మరుగుదొడ్లు, తాగునీరు, ఫర్నీచర్ వంటి కనీస సౌకర్యాలను ఏర్పాటు చేశామన్నారు. వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం వారిని పోలింగ్ కేంద్రాలకు చేర్చేందుకు రవాణా వాహనాలు, పోలింగ్ కేంద్రాల వద్ద నీల్ చైర్లు ఏర్పాటు చేసి వారికి సహాయపడేందుకు వాలంటీర్లను నియమించామన్నారు. బూత్ లెవెల్ ఆఫీసర్స్ (బీ ఎల్ వో ) ద్వారా ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ ప్రక్రియ శుక్రవారం నాటికే పూర్త చేశామని వెల్లడించారు. సమస్యాత్మకమైనవిగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలలో రెండు అంత కంటే ఎక్కువ పోలింగ్ బూతులు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వెబ్ కాస్టింగ్ ద్వారా సహాయ ఎన్నికల అధికారి కార్యాలయం నుండి పోలింగ్ సరళిని పరిశీలిస్తారన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న వివిధ విభాగాల ఉద్యోగుల నిమిత్తం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకుని 2వేల 176 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన హోం వోటింగ్ ద్వారా 312 నుంచి తను ఓటు హక్కును వినియోగించుకున్నారు. చేవెళ్ల మండలం, గొల్లపల్లి గ్రామ పరిధిలోని బండారి శ్రీనివాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రాంగణంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో సుమారు రెండు వేల మంది సిబ్బంది ఎన్నికల నిర్వహణలో పాల్గొననున్నారన్నారు.

## మృతుని కుటుంబానికి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆర్థిక సాయం




(ప్రజా జ్యోతి మే11/తలకొండపల్లి) తలకొండపల్లి మండల పరిధి వెంకటాపూర్ గ్రామానికి చెందిన బైరపాక పరుశురాములు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బైరపాక పరుశరాములు కుటుంబ సభ్యులను పరామర్శించిన సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఇటీవల వెల్జాల్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బైరపాక పరుశరాములు కుటుంబ సభ్యులను పరామర్శించి 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్‌లి కార్యక్రమంలో సీనియర్ నాయకుడు అడ్వకేట్ ఆంజనేయులు గౌడ్, లక్ష్మీ నారాయణ గౌడ్, నిరంజన్, మల్లేష్, వెంకటయ్య, దస్తగిరి, బాలస్వామి భాస్కర్, బుచ్చయ్య, శ్రీరామ్, రమేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

– మాజీ ఎంపీటీసీ గులాం సంధాని

– జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గులాం అక్బర్

– చామల కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం



**యాచారం, మే 10 (ప్రజాజ్యోతి):** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ నల్లవెల్లిలో మాజీ ఎంపీటీసీ గులాం సంధాని, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గులాం అక్బర్ ఆధ్వర్యంలో ఆ నాయకులు గడపగడపకు తిరుగుతూ వృద్ధుల్ని, యువకుల్ని, మహిళల్ని అన్ని వర్గాల ప్రజల్ని కలిసి చివరి రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందాని, అక్బర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడానికి సిద్ధంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని అన్నారు. ప్రజల కష్టాలు చూడలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజా సంక్షేమం కోసం అందుబాటులోకి తెచ్చిందని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుంచి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ పేద ప్రజల ప్రభుత్వంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించడానికి ప్రజలంతా బ్రహ్మరథం పట్టనున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని మరోసారి గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి: ఎస్ఐ శ్రీకాంత్




**(ప్రజా జ్యోతి మే11/ తలకొండపల్లి)** తలకొండపల్లి మండల కేంద్రంలోని పార్లమెంట్ ఎన్నికలు స్వేచ్ఛ గా ప్రశాంతంగా నిర్వహించేందుకు మే 11 శనివారం సాయంత్రం 6 గంటలకు నుండి 14 మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు శుక్రవారం కలెక్టర్ ,ఎస్ శ్రీకాంత్ తెలిపారు. వారి ఆదేశాల మేరకు తలకొండపల్లి మండల ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కారణంగా 144 సెక్షన్ అమల్లో ఉన్నందున శనివారం సాయంత్రం 6:00 నుండి తలకొండపల్లి మండలంలోని గ్రామాల్లో మరియు పట్టణ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమావేశాలు గాని, సభలు గాని, ర్యాలీలు నిర్వహించడం గాని నిషిద్ధమన్నారు. జనం గుంపులు గుంపులుగా, అయిదుగురు కంటే ఎక్కువ సమూహంగా ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇంటింటి ప్రచార నిర్వహించడం కానీ, పదునైన ఆయుధాలు, కర్రలు, కత్తులు, రాళ్ల వంటివి వెంట తీసుకెళ్లడాన్ని నిషేధించామని ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని అన్నారు.

## బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు



**(ప్రజా జ్యోతి మే11/ తలకొండపల్లి)** తలకొండపల్లి మండల పరిధి మాదాయిపల్లి గ్రామంలో నాగర్ కర్నూల్ బి.ఆర్.ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపుకై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్‌లి పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ముజిబుర్ రెహమాన్,సర్పంచ్ హైమవతి రామస్వామి, నాయకులు నరేందర్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు. లక్ష్మీనారాయణ యదయ్య, పెంటయ్య, రామస్వామి, సత్యం, శంకరయ్య ,శ్రీశైలం, భగవంతు, యాదయ్య, వినోద్, సుధాకర్, జగన్, సుల్తాన్, సాయి, సంజీవ్, పెంటయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ నిర్ణయానికి కట్టుబడి ఉన్నాం

– విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య

– వర్గీకరణకు కట్టుబడి ఉన్న బిజెపి పార్టీకే ఓటు వేయాలి

**యాచారం, మే 10 (ప్రజాజ్యోతి):** భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో నందివనపర్తిలో పలువురు పార్టీల నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.



విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా మందకృష్ణ మాదిగ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని మాదిగ జాతి భవిష్యత్తే తమకు ముఖ్యమని అన్నారు. రాష్ట్రంలో 80 లక్షల జనాభా ఉన్న మాదిగలకు ఒక్క పార్లమెంటు సీటు కూడా ఇవ్వకుండా అవమానించిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేది లేదని అన్నారు. మందకృష్ణ మాదిగ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి వర్గీకరణకు కట్టుబడి ఉన్న బిజెపి పార్టీకి ప్రజలు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాయి కంటి విజయకుమార్, నాయకులు ఎంజాల యాదయ్య, ముచ్చర్ల వెంకటరమణ, ముచ్చర్ల సతీష్ పంది సుధాకర్, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాల సారథి సిపిఎం అభ్యర్థినే గెలిపించండి

– సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్

– ఎండి జహంగీర్ గెలుపు కోరుతూ చింతుళ్ళలో ప్రచార ర్యాలీ



**యాచారం, మే 10 (ప్రజాజ్యోతి):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పేద ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేస్తున్న ప్రజా పోరాటాల సారథి భువనగిరి పార్లమెంటు సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ అన్నారు. సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు కాంక్షిస్తూ చింతుల్లలో సిపిఎం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత ఇతర పార్టీలన్నీ రాజకీయ స్వప్రయోజనాల కోసమే రోజుకో జండా మారుస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని అన్నారు. ప్రజల్ని మభ్యపెట్టి రెచ్చగొట్టి ఎన్నికల్లో గెలవాలని చూసే పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. ప్రజా ఉద్యమాల రథసారథి, కార్మిక, కర్షక వారధి, పేదల పెన్నిధి సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను ప్రజలు ఆదరించి అభిమానించి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎం జె వినోద్, కే వినోద్ , నాగని బుగ్గ రాములు ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు రూపేందర్, భగత్, వంశీ, ఎన్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### వడ్ల నందు ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన బంట్వారం

## మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు, రొంపల్లి ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి



**బంట్వారం మే 11(ప్రజా జ్యోతి) వికారాబాద్** జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి సమక్షంలో, వికారాబాద్ నియోజకవర్గం బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో బంట్వారం మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు, రొంపల్లి ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి, వారి అనుచరులు బిజెపి పార్టీలో చేరారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు బంట్వారం బి ఆర్ ఎస్ నాయకులు యంతో కృషి మండల అధ్యక్షులు మహేష్ యాదవ్ తమ వంతు బంట్వారం లోని ప్రతి చిన్న గ్రామంలో ప్రతి కార్యకర్తలు తో కలిసి కమిటిలో వేసి బి జె పి గెలుపు కోరాకో అనికల కోడ్ అమలు కాక మొందే నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెల్పుకో ఈ సమయం వరకు బంట్వారం మండలం లోని గ్రామ పంచాయితీ లో సర్పంచ్ నుండి ఎం పి టి సి లో ప్రతి ఒక్క రిని కల్సి ప్రచారం చివరి రోజు నేను ఈ రోజు వరకు పార్టీ లో చేర్చడం జరగింది బంట్వారం మండలం లో ఎంత మంది బి జె పి లో చేరడానికి బి జె పి చేస్తాను అభివృద్ధి అందరకి తెలసే విదంగా గ్రామంలో కమటిల ద్వార ప్రచారం చేయడం జరగింది ఈ రోజు వరకు కలసిన ప్రతి నాయకులకో ధన్య వధలు . బంట్వారం మండల అధ్యక్షులు మహేష్ యాదవ్.

## పార్లమెంట్లో బీసీ బిడ్డకు సముచిత స్థానం కల్పిద్దాం





**చౌదాపూర్ మండల్ ( ప్రజా జ్యోతి) మే 11 :** వికారాబాద్ జిల్లా చౌదాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు అంజనేయులు,చంద్రకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి కార్మికులతో కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం ప్రచారం చేయడంజరిగింది మన చేవెళ్ల ముద్దుబిడ్డ కసాని జ్ఞానేశ్వర్కు ఓటు వేసి గెలిపించి పార్లమెంట్ కి పంపించాలని ఉపాధి కార్మికులతో ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంజయ్య గౌడ్,పల్లె ముని హనుమంతు,ఎ డ్ల రమేష్, బచ్చి రాములు, పంతులు చిన్నయ్య,ఎడ్ల శీను,పెంటల లక్ష్మయ్య,గోటూరు వెంకటయ్య,పెంటల నర్సింలు,దుబాయ్ శీను,గోపాల్ మరియు గ్రామ పెద్దలు బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రచారంలో పాల్గొనడం జరిగింది.

## బషీరాబాద్ మండలం నుంచి జన జాతర సభకు భారీగా తరలి వెళ్లిన జనలు



**బషీరాబాద్ మే 11 ప్రజా జ్యోతి** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తాండూర్ లో జరిగే జన జాతర సభకు ప్రియాంక గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హాజరవుతున్న సందర్భంగా బషీరాబాద్ మండలం నుంచి భారీగా తరలి వెళ్లడం జరిగింది బస్సుల్లో, తుఫాన్, జీపులో, ఆటోల్, బైకులపై, జీవన్గి, మైల్వార్, మంతటి,ఎక్మాయి, దామర్ చెడ్,నవల్గా,నీళ్లపల్లి, జలాల్పూర్, ఇస్మాయిల్పూర్, ఇందర్చె డ్,బషీరాబాద్, హక్య నాయక్ తాండ, బోజ్య నాయక్ తాండ, వివిధ గ్రామాలు, తండాల నుంచి భారీగా జన సమీకరణ చేయడం జరిగింది, వచ్చిన వెహికల్స్ అన్ని కాశింపుర్ చౌరస్తాలో ఆపి, ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది, తాండూర్ జన జాతరకు బయలుదేరడం జరిగింది, ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు,

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

– నాటి ఉపాధ్యాయుల బోధన మార్గదర్శకం

– విద్యార్థి దశను మరిచిపోలేం నాటి పూర్వ విద్యార్థులు

**తాండూర్ మే 11 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం న్యూ నలంద పాఠశాలలో 2003- 2004 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం రోజు పట్టణంలోని దుర్గ గార్డెన్ హొటల్ సమావేశపు హాల్ నందు జరిగింది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలు విద్యార్థి దశలో ఉన్నప్పటి సంతోషాన్ని ఎప్పటికీ మర్చిపోలేమని చెప్పారు . ఆనాటి ఉపాధ్యాయుల బోధనా విధానం నేటికీ మార్గదర్శకమన్నారు. 20 సంవత్సరాల అనంతరం ఆనాటి పదవ తరగతి విద్యార్థులందరూ కలవడంతో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సంతోష్ అని వ్యక్తపరిచారు. ఇట్టి కార్యక్రమంలో నాటి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు.




# జనసభ.. మనసభ

– బిజెపి విజయ దుందుభి మోగించడం ఖాయం

– సీనియర్ నాయకులు రమేష్



**యాలాల్ మే 11 ప్రజా జ్యోతి** పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని సీనియర్ నాయకులు రమేష్ అన్నారు. శనివారం యాలాల మండల పరిధిలోని లక్ష్మీనారాయణపూర్ చౌరస్తా నుండి సీనియర్ నాయకులు దస్తప్ప, రాజేష్, శేఖర్ లతో కలిసి వికారాబాద్ లో నిర్వహించే జనసభకు పెద్ద ఎత్తున యువకులతో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అక్కంపల్లి గ్రామం నుండి పెద్ద ఎత్తున యువకులతో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ వికారాబాద్ చేరుకొని చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న కేంద్ర హొంశాఖ మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో నిర్వహించే జనసభకు బయలుదేరి వెళుతున్నామన్నారు. చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై బీజేపీ జెండా ఎగరబయడమే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు. గత ప్రభుత్వ పాలన చూసిన ప్రజలు మూడవసారి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి అధికారంలో ఉండాలని యావత్ ప్రజానీకం కోరుకుంటున్నారన్నారు. వార్ వన్ సైడ్ అయిపోయిన విషయం గ్రహించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ లు తమ ప్రచారాన్ని మందకోడిగా కొనసాగించడం ప్రజలు గమనించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన దేశం ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానాన్ని అందిపుచ్చుకోవడం మనం చూడబోతున్నామన్నారు. జన సభకు విచ్చేస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## అదుపుతప్పి సిమెంట్ ట్యాంకర్ బోల్తా

– స్వల్ప గాయాలతో బయటపడ్డ డ్రైవర్



**వికారాబాద్ మే11 (ప్రజా జ్యోతి)** తాండూర్ నుంచి హైదరాబాద్ వెళుతున్న సిమెంట్ ట్యాంకర్ అదుపుతప్పి బోర్లు పడిన సంఘటన వికారాబాద్ మండల పరిధిలో చోటుచేసుకుంది. సిమెంటు ట్యాంకర్ డ్రైవర్ తెలిపిన వివరాల ప్రకారం... శుక్రవారం రోజున సాయంత్రం తాండూర్ నుండి సిమెంటు ట్యాంకర్ లోడు చేసుకుని వస్తున్న లారీ ఏంహెచ్ 04ఎప్టే 5003 వికారాబాద్ మండల పరిధిలోని సిద్ధలూరు గ్రామం వద్ద మూలమలుపు ప్రదేశంలో అర్ధరాత్రి 12 గంటలకు బైక్ తప్పించబోయి బోర్లో పడడం జరిగిందని తెలిపారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ కి స్వల్ప గాయాలయ్యాయి చికిత్స నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

### మోమిన్ పేట్ మండల్ పరిధిలో

## కాంగ్రెస్ పార్టీ ప్రచారంజోరుగా కొనసాగుతుది

**మే 11(ప్రజా జ్యోతి) మోమిన్పేట్** మండల్ దుర్గం చెరువు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మోమిన్పేట్ సొసైటీ మాజీనెంబర్ పల్లె ఆనందం శాసనసభ్యుడు వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి నీ గెలిపించుకోవాలి మోమింపేపేట్ మండలం దుర్గం చెరువు గ్రామానికి చెందిన పల్లె ఆనందం 13వ తారీఖున జరగనున్న పార్లమెంట్ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరు ఓటు వేయాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేయడం జరిగింది మోమిన్ పేట్ లో ఉన్న గ్రామాల సమస్యలు తీరాలంటే రంజిత్ రెడ్డిని గెలిపించుకోవాలని చెప్పారు మూడో నెంబర్ పైన రంజిత్ రెడ్డి ఫోటోచేతి గుర్తు ఉంటుంది అందరు మూడో నెంబరు పైన బటన్ నొక్కాలని విజ్ఞప్తి చేశారు.



## మా ముదిరాజ్ సంఘం మద్దతు కాసాని జ్ఞానేశ్వర్ కు హిమ్మత్

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మే 11 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు ముదిరాజ్ సంఘం ఏకతాటిగా మద్దతు ప్రకటించడం జరిగింది ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ముదిరాజ్ అంత ఏకమై దశాబ్దాల కాలంగా బడుగు బలహీన వర్గాల నిరంతర సేవకుడిని కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో సోమవారం ఒకటవ నంబర్ మీద కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకొంటామని వెల్లడించారు. బీఆర్ఎస్ సర్కార్ కుల వృత్తులకు చేయూత అందించిందని,ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ప్రోత్సాహం లేక కులవృత్తిదారులు అన్ని విధాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాసానిని గెలిపిస్తే అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉండి సుపరిపాలన సాగిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



## జన జాతర బహిరంగ సభకు తరలిన ప్రజలు



**తాండూర్ మే 11 ప్రజా జ్యోతి :-** చేవెళ్ళ పార్లమెంటు అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా చేపట్టిన జన జాతర బహిరంగ సభకు తాండూర్ పట్టణం సాయిపూర్ 9వ వార్డుకు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బంటుమల్లప్ప ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు, మహిళలు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం అంటూ నినాదాలు చేస్తూ బహిరంగ సభ ప్రాంగణం విలియం మూన్ స్కూల్ వరకు పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా బంటుమల్లప్ప మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పైన ఉన్న అభిమానంతోనే ప్రజలు తరలి వచ్చారని గుర్తు చేశారు. 13న జరిగే లోక్ సభ ఎన్నికలలో సైతం 100 శాతం మేరకు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువకులు మహిళలు పాల్గొన్నారు.

## సిరా చుక్కను చూపి ఉచిత వైద్యం పొందండి

– మైత్రి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కే శ్రావణ్ కుమార్



**వికారాబాద్ ప్రతినిధి, మే11(ప్రజా జ్యోతి):** ఈ నెల 13 న వేలి పై సిరా చుక్కను చూపి ఉచిత వైద్యం పొందండని మైత్రి హాస్పి టల్ చైర్మెన్ డా.కె.శ్రవణ్ కుమార్ వికారాబాద్ ప్రజలకు వినూత్న ఆఫర్ ఇచ్చారు. మన దేశ భవిష్యత్తును మనమే నిర్మాణం చేసుకునే అవకాశం ఓటు హక్కు ద్వారా మనకు ఉంటుందని వికారాబాద్ మైత్రి హాస్పిటల్ చైర్మెన్ డా.కె.శ్రవణ్ కుమార్ అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే సంకల్పంతో తమ ఆసుపత్రిలో ఈ నెల 13 వ తేదీన ( సోమవారం)ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తు న్నామన్నారు. ఓటర్లు తమ పోలింగ్ భూత్ లో ఓటు వేసి,వేలి పై పెట్టిన సిరా చుక్కను చూపించి వికారాబాద్ ఎం ఆర్ పి పెట్రోల్ పంప్ ఎదురుగా ఉన్న తమ ఆసుపత్రిలో ఉచిత కన్సల్టేషన్ తో వైద్యం చేయించు కోవచ్చునని, డాక్టర్ సలహా మేరకు రక్త పరీక్షలు (సిబిపి,ఆర్ బి ఎస్)కూడా ఉచితం గా చేయడం జరుగుతుందని తెలి పారు. ఈ సదావకాశాన్ని సద్విని యోగం చేసుకొని ఓటు ఉన్న అందరూ ఓటు వేసి ప్రజాస్వా మ్యాన్ని పరిరక్షించాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును మన యొక్క భాద్యత గా పరిగణించాలని పేర్కొన్నారు.13వ తేదీన ఎలాంటి పరిస్థితులలో ఓటు వృధా కాకుండా చూసుకునే భాద్యత ప్రతి పౌరుని పై ఉందన్నారు. పోలింగ్ రోజున విహార యాత్రలకు,దూర ప్రాంతంలో దైవ దర్శనాలకు,వినోద కార్యకలాపాల కు వెళ్లకుండా మన ఇంట్లో పండుగలా భావించి ఇంటి వద్దనే ఉండి, ఓటు హక్కును వినియో గించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. అలాగే అవసరమైన వారు తాము ఇస్తున్న ఉచిత వైద్య సౌకర్యాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### హెూం మంత్రికి స్వాగతం పలికిన

## అంతర్జాతీయ విభాగం జిల్లా కన్వీనర్ రామకృష్ణారెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, ప్రతినిధి మే 11(ప్రజా జ్యోతి):** కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కు వికారాబాద్ యువ నాయకుడు బిజెపి అంతర్జాతీయ విభాగం జిల్లా కన్వీనర్ కొత్తపల్లి రామకృష్ణారెడ్డి హెలిపాడ్ వద్దకు వెళ్లి స్వాగతం పలికారు. చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా శనివారం వికారాబాద్ లో నిర్వహించిన జన సభకు హెూం మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ క్రమంలో హెలిపాడ్ వద్ద అంతర్జాతీయ విభాగం బాధ్యతలు నిర్వహిస్తున్న రామకృష్ణారెడ్డి తో హెూం మంత్రి కరాచాలనం చేసి ముచ్చటించారు. విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీ గెలిపించేందుకు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.

### జోరుగా బిజెపి ప్రచారం దుర్గం

## చెరువులో బిజెపి చివరి రోజు ప్రచారం నిర్వహించారు



**మే 11 (ప్రజా జ్యోతి) మోమిన్ పేట్** కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు దుర్గం చెరువులో బిజెపి కార్యకర్తలు బిజెపికి సంపూర్ణ మద్దతు పలుకుతున్నారని తెలిపారు చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించి భారత ప్రధాని నరేంద్ర మోడీకి కానుకగా ఇస్తామన్నారు దీనికి గాను మే 13 తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరూ బిజెపికి ఓటు వేసి మన సమస్యలను ఆయన ద్వారా తీసుకోవాలని నిర్వహించారు దుర్గం చెరువుబిజెపి కార్యకర్తలు గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగింది గ్రామస్తులు బిజెపికి ఓటు వేస్తామని స్పష్టంగా కార్యకర్తలకు చెప్పడం జరిగింది

# జిల్లాలో 144 సెక్షన్ అమలు

– శనివారం 6 గంటల గంటల నుండి ఎన్నికల ప్రచారం ముగిసింది

– సాయంత్రం 5 తర్వాత నాన్ ఓటర్లు నియోజకవర్గంలో ఉండరాదు

వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, మే11(ప్రజా జ్యోతి):** ఈనెల 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారం ముగిసిన సందర్భంగా వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... నేటి ఆరు గంటలకు ఎన్నికల క్యాంపెయిన్ ముగుస్తుందని లౌ డ్ స్పీకర్లు... వాహనాలతో ఏ పార్టీ ప్రచారం నిర్వహించవద్దని సూచించారు. ఐదు నుంచి ఆరుగురు వ్యక్తులు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించుకోవచ్చుని తెలిపారు. ఐదు తర్వాత నాన్ ఓటర్లు ఎవరు కూడా ఈ నియోజకవర్గంలో ఉ ండొద్దని ఆదేశించారు. మోడల్ కోడ్‌కు సంబంధించిన సమాచారం ఏదైనా 1950, లేదా సీవిజిల్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1148 పోలింగ్ స్టేషన్ ఉన్నాయని.. 108 రూట్స్‌గా విభజించి ఈవీఎంను పంపుతామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 1148 పోలింగ్ స్టేషన్‌లలో 98,4068 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకొనున్నారని వివరించారు. 602పోలింగ్ స్టేషన్లలో లైవ్ వెబ్‌క్యాస్టింగ్‌తో పాటు అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నామని చెప్పారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల కౌటింగ్ చేవెళ్లలో, కొడంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కౌంటింగ్ మహబూబ్ నగర్‌లో కౌంటింగ్ జరుగుతోందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 7248ఓట్లు నమోదు చేసుకున్నారని.. 84శాతం ఓటింగ్ నమోదయిందని చెప్పుకొచ్చారు. రాజకీయ నేతలు ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే తమ దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్ స్లిప్‌తో పాటు ప్రభుత్వం సూచించిన ఏదైనా ఒక గుర్తింపు కార్డు చూపించి ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ నారాయణ రెడ్డి సూచించారు.

## అనారోగ్యంతో మధ్యప్రదేశ్‌కి చెందిన గృహ నిర్మాణ కూలి మృతి

**పాలకుర్తి, మే 11(ప్రజాజ్యోతి):-** అనారోగ్యంతో మధ్యప్రదేశ్ కి చెందిన గృహ నిర్మాణ కూలి మృతి చెందిన సంఘటన పాలకుర్తి మండలం కేంద్రంలో జరిగింది. పాలకుర్తి ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పుష్పందర్ (28)అనే యువకుడు గత 15 రోజుల క్రితం పాలకుర్తి కి వచ్చి గృహ నిర్మాణ కూలీగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో మండలంలోని కొండాపురం గ్రామంలో పనుల నిమిత్తం డబల్ బెడ్ గదులలో తోటి గృహ నిర్మాణ కూలీలతో కలిసి నివాసం ఉంటున్నాడు. అనారోగ్యంతో రెండు రోజులుగా బాధపడుతున్నారని ఉపేందర్ తో కలిసి ఉండే తోటి కార్మికులు తెలిపారు. ఈ క్రమంలో శనివారం తోటి కార్మికులు పనులకు వెళ్ళగా ఉపేందర్ ఒక్కడే గదిలో ఉన్నారని తెలిపారు. వారు పనులు ముగించుకుని సాయంత్రం 6 గంటలకు గదికి వచ్చి చూడగా ఉ పేందర్ ఆరోగ్య పరిస్థితి విషమించిందని హుటాహుటిన పాలకుర్తి ప్రైవేటు దావాఖానకు తరలించారని పరిస్థితి విషమించి ఉపేందర్ మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారని తెలిపారు. ఈ విషయం పై ఎలాంటి పిర్యాదు అందలేదని కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా దవాఖానకు తరలిస్తున్నామని తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పుష్పేందర్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడం జరిగిందని ఎస్సై సాయి ప్రసన్న కుమార్ తెలిపారు. మధ్యప్రదేశ్ కు చెందిన మృతుడు పుష్పేందర్ కు భార్య ఇద్దరు కుమారులు వారి స్వగ్రామం మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నారని తోటి కార్మికులు తెలిపారు.

